

బేజారైన పంట

సాగునీరు లేక 150 ఎకరాల్లో ఎండిపోయిన వరిపైరు

మచిలీపట్నం మండలం తాళ్లపాలెంలో దారుణం

అన్నదాతలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా వరిపైరును కోల్పోయిన రైతులు రబీలో వరి పంట సాగు చేసి కష్టాల నుంచి బయటపడాలని భావించారు. ప్రభుత్వం దాళ్వాకు సాగునీటిని నిలుపుదల చేయడంతో చేతికి అందివచ్చిన పంటకు చివరి తడులు అందక మచిలీపట్నం మండలం తాళ్లపాలెంలో సుమారు 150 ఎకరాలు వరకు ఎండిపోయింది. ఎకరానికి రూ.35 వేల వరకు పెట్టుబడిన రైతులు దిగుబడి రాక, పెట్టుబడి పోయి తీవ్రంగా నష్టపోయారు.

- ఎకరానికి రూ.35వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు
- రెండు తడుపులకు నీరిస్తే పంట చేతికొచ్చేదని ఆవేదన

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా మచిలీపట్నం ఉత్తరం మండలంలోని తాళ్లపాలెం, పరిసర గ్రామాల్లో వరిపైరు దెబ్బతిని పంట దిగుబడి తగ్గింది. మినుము పంటను ఈ భూముల్లో సాగు చేసేందుకు అవకాశం లేకపోవడంతో రైతులు గత డిసెంబరులో దాళ్వా పంటకు సాగు నీటిని విడుదల చేస్తారనే ధైర్యంతో 150 ఎకరాలకుపైగా వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేశారు. ఈ క్రమంలో రబీ సీజన్‌లో దాళ్వా పంటకు సాగు నీటిని విడుదల చేయబోమని అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటన విడుదలకు ముందే తాళ్లపాలేనికి చెందిన రైతులు వరి సాగుచేశారు. రబీ సీజన్‌లో సాగు నీటిని విడుదల చేయబోమని ప్రకటించినప్పటికీ ఫిబ్రవరి నెలాఖరు వరకు కాలువలకు కొద్దిపాటి నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. రామరాజుపాలెం ప్రధాన కాలువకు అనుబంధంగా ఉన్న ఓల్డ్ తాళ్లపాలెం బ్రాంచ్ కాలువకు వచ్చిన కొద్దిపాటి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా పొలాలకు తోడుకుని రైతులు వరిపైరును బతికించారు. మార్చి మొదటి వారానికి తాళ్లపాలెంలో సాగు చేసిన వరిపైరు బిర్రుపొట్ట, ఈత, కంకులు పాలుపోసుకునే దశలకు చేరుకుంది. మరో ఒకటి, రెండు తడుపులు పెడితే పంట చేతికొస్తుందని రైతులు ఆశించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి పండుగ తర్వాత కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని నిలిపివేయడంతో తాళ్లపాలెం గ్రామంలోని వరి పొలాలకు సాగునీరు రాకుండా నిలిచిపోయింది.



మచిలీపట్నం మండలం ఉత్తరం మండలం తాళ్లపాలెంలో ఎండిపోయిన వరిపైరు

అవకాశం ఉన్నా నీటిని విడుదల చేయలేదు

రామరాజుపాలెం, బందరు ప్రధాన కాలువలు నిడుమోలు లాకుల వద్ద పక్కపక్కనే ప్రవహిస్తుంటాయి. రామరాజుపాలెం కాలువకు నీటిని నేరుగా విడుదల చేయడానికి అవకాశం లేకున్నా, బందరు ప్రధాన కాలువ నుంచి రామరాజుపాలెం కాలువకు నీటిని మళ్లించే వెసులుబాటు ఉంది. ఇదే విషయాన్ని రైతులు నీటిపారుదలశాఖ అధికారులు, స్థానిక నాయకులకు చెప్పారు. కష్టమైనా రామరాజుపాలెం కాలువకు కొద్దిమేర నీటిని విడుదల చేస్తే పంట చేతికొస్తుందని తాళ్లపాలెం రైతులు అందరి చుట్టూ తిరిగారు. దాళ్వా పంటకు నీటిని విడుదల చేస్తారనే నమ్మకంతో ముందస్తుగానే వరి పంటను సాగు చేశామని, తమది పొరపాటే అయినా పంటను కాపాడేందుకు సాగు నీటిని విడుదల చేయాలని రైతులు చేసిన విన్నపాలను ఎవ్వరూ పట్టించుకోలేదు. మార్చి మొదటి వారం నుంచి ఓల్డ్ తాళ్లపాలెం బ్రాంచ్ కాలువకు సాగునీరు రాకపోవడంతో వివిధ దశల్లో ఉన్న వరిపైరు ఎండిపోయింది.

ఎకరానికి రూ.35 వేల వరకు పెట్టుబడి

తాళ్లపాలెంలో గత డిసెంబరులో సాగు చేసిన వరిపైరుకు రైతులు ఎకరానికి రూ.35వేల వరకు పెట్టుబడిగా పెట్టారు. మూడు కోటాలు ఎరువులు వేయడం, నాలుగు విడతల్లో పురుగు మందుల పిచికారీ, గుళికలు, కలుపు తీయడం తదితరాల పనులకు పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అయితే వరిపైరు చివరిలో ఒకటి, రెండు తడుపులకు నీరు అందకపోవడంతో పైరు ఎండిపోయిందని రైతులు వాపోతున్నారు. తాళ్లపాలెం గ్రామం సముద్రం పక్కనే ఉండటంతో భూగర్భ జలాలు ఉప్పు నీరుగానే ఉంటాయని, బోర్లు వేసినా ఉపయోగం ఉండదని రైతులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ఉప్పు భూములు కావడంతో పంట నీరు పొలంలో నిల్వ ఉన్నంత వరకు పైరుకు మిగతా 6లో..

మూతపడిన వేదాద్రి ఎత్తిపోతల పథకం



ఎత్తిపోతున్నాయి!


టీడీపీ ప్రభుత్వంలో 50కిపైగా ఎత్తిపోతల పథకాల నిర్మాణం

వాటిలో వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం ఓ అద్భుతం

- చంద్రబాబు హయాంలోనే ఈ పథకం నిర్మాణం
- 17 వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చిన ఈ పథకాలకు వైసీపీ హయాంలో గ్రహణం
- మరమ్మతులు కూడా చేయకపోవడంతో ప్రశ్నార్థకంగా సాగు
- కూటమి ప్రభుత్వం రాకతో రైతుల్లో చిగురించిన ఆశలు

నేడు ముప్పాళ్లకు సీఎం చంద్రబాబు రాక

రైతు సంక్షేమమే ధ్యేయంగా నాడు టీడీపీ హయాంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను వైసీపీ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. పచ్చగా కళకళలాడుతున్న పంట పొలాలకు చుక్కనీరు రాకుండా చేశారు. కనీస మరమ్మతులకు కూడా నిధులు విడుదల చేయకుండా పథకాలను పాడుపెట్టించారు. ఫలితంగా వేలాది ఎకరాల పంట పొలాలు బీడు భూములుగా మారాయి. కూటమి ప్రభుత్వం రాకతో రైతుల్లో ఆశలు చిగురించాయి. శనివారం సీఎం చంద్రబాబు నందిగామ నియోజకవర్గానికి రానుండటంతో నిధులు మంజూరు చేసి ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం తెస్తారని రైతులు ఆశగా చూస్తున్నారు.



(ఆంధ్రజ్యోతి, నందిగామ): మెట్ట ప్రాంతమైన ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్‌పీ జోన్-2 పరిధిలో ఉంది. ఆయకట్టుకు మూడు దశాబ్దాలుగా సాగర్ జలాలు రావడం లేదు. దీంతో వ్యవసాయంపై రైతులు ఆశలు వదులు కుంటున్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కృష్ణా, మునేరు నదులపై ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటి వరకూ 70వ దశకంలో డాక్టర్ కేఎల్‌రావు హయాంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు మాత్రమే ఉన్నాయి. ఆ తర్వాత చంద్రబాబు హయాంలో ఒక్క నందిగామ నియోజకవర్గంలోనే 50కిపైగా పథకాల నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ హయాంలో కొన్ని పథకాలు నిర్మించగా, వైసీపీ పాలనలో ఒక్క పథకం కూడా నిర్మించలేదు. టీడీపీ ప్రభుత్వం లోనే అప్పటి నందిగామ ఎమ్మెల్యేలు దేవినేని వెంకటరమణ, దేవినేని ఉమామహేశ్వరరావు, తంగిరాల ప్రభాకరరావు మిగతా 6లో..

రూ.28 లక్షల విలువైన మద్యం ధ్వంసం

814 కేసుల్లో 15,280 బాటిల్స్ స్వాధీనం ▸ 65 కేసుల్లోని 684 లీటర్ల నాటు సారా కూడా..

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): అక్రమ మద్యంపై జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఉక్కుపాదం మోపారు. కృష్ణాజిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో రూ.28 లక్షల విలువైన మద్యం సీసాలను బుల్‌డోజర్‌తో శుక్రవారం ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణాజిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన 814 అక్రమ మద్యం కేసుల్లో రూ.28,97,000 విలువైన 15,280 మద్యం సీసాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. 65 కేసుల్లో 684 లీటర్ల నాటు సారాను నాశనం చేసినట్లు చెప్పారు. 2013 ఏప్రిల్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు జిల్లా వ్యాప్తంగా ఇవి పట్టుబడ్డాయని వివరించారు. జిల్లాలో నాటు సారా, అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)



మద్యం సీసాలను పరిశీలిస్తున్న ఎస్పీ గంగాధరరావు

వి.వి.నాయుడు, ఏఆర్ ఏఎస్పీ బి.సత్యనారాయణ, బందరు డీఎస్పీ సిహెచ్.రాజా పాల్గొన్నారు.

కుమ్మేసిన వాన

(ఆంధ్రజ్యోతి, విజయవాడరూరల్): అకాల వర్షం కుమ్మేసింది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జాము వరకు వర్షం పడింది. విజయవాడ రూరల్ మండలంలోని 50 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం ఏర్పడింది. పది శాతం మామిడి కాయలు నేలరాలాయి. రెండు ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. బైపాస్‌పై ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది.



పాతపాడు వద్ద పశ్చిమ బైపాస్‌పై ఆరబోస్తున్న ధాన్యం

ట్రస్టు భూములపై వెలంపల్లి కన్నేశారు!

వందల కోట్ల రూపాయల విలువైన గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్టు భూములను చేజిక్కించుకునేందుకు గత వైసీపీ ప్రభుత్వంలో దేవదాయశాఖ మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు విశ్వప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి లీజుదారులకు అండగా తెర వెనుక పావులు కదిపారని విమర్శలు ఉన్నాయి. ఇదే సమయంలో ట్రస్టీ వారసులకు అండగా ఉన్నట్టు డబుల్ గేమ్ ఆడినట్లు సమాచారం. విచారణ అధికారి నివేదికను సైతం బయటకు రానీయకుండా తొక్కిపెట్టడంలో కీలక పాత్ర వహించినట్లు తెలిసింది.





పటమటలోని గోవిందరాజులు ట్రస్ట్ భూములు

గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్టు భూములు కొట్టేసేందుకు నాడే ప్రణాళిక!

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి తెర వెనుక పావులు!

- లీజుదారులకు అండగా వ్యవహారాలు
- ట్రస్టీ వారసులతోనూ కలిసి డబుల్ గేమ్
- వైసీపీ ప్రభుత్వంలో నివేదికను తొక్కిపట్టడంలో కీలకపాత్ర
- ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న నిగూఢ అంశాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వెలంపల్లి శ్రీనివాసరావు దేవదాయశాఖ మంత్రిగా పనిచే శారు. అప్పుడే ఈ భూములపై కన్నేసినట్టు సమాచారం. గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు భూములను లీజుకు తీసుకున్న వారికి అండదండలు అందిస్తూ ఆ భూములను తమ నియంత్రణలోకి తీసుకునేందుకు పథకం వేశారని సమాచారం. అయితే ఆయన మంత్రిగా ఉన్నంతకాలం ఈ భూములను చేజిక్కించుకోలేకపోయారు. రెండున్నర సంవత్సరాల పాటు వెలంపల్లి దేవదాయ శాఖ మంత్రిగా పనిచేశాక, కొట్టు సత్యనారాయణను మంత్రిగా నియమించారు. గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు భూములకు సంబంధించి లీజుదారులకు అండగా మాజీ మంత్రి వెలంపల్లితో పాటు సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కూడా ఉన్నారన్న విమర్శలు ఉన్నాయి.

భూముల ధరలు పెరగడంతో..

పటమటలోని సర్వే నంబర్ 91/2లోని 5.92 ఎకరాల గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్టు భూములు అనేవి 1947లో వారి కుటుంబీకులు డాక్యుమెంట్ నంబర్ 949 ద్వారా ట్రస్ట్ డీడ్ చేశారు. 1966 దేవదాయశాఖ చట్టం సెక్షన్ 38లోని 17 భాగం మేరకు ఆర్‌డీఎస్ నంబర్ ఏ1/14572/81 ప్రకారం మిగతా 6లో..

గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకి..

ఈ భూములపై లీజుదారులు ఒక వైపు, ట్రస్టీ వారసులు మరోవైపు కన్నేశారు. లీజుదారులలో ఒకరు అయితే ఏకంగా ఓ జాతీయ బ్యాంకు దగ్గర ఈ భూములు తనఖా పెట్టి రూ.100 కోట్లకు రుణం తీసుకున్నారు. ఈనాం భూములుగా కాకుండా సర్వే నంబర్ గ్యాంబ్లింగ్‌తో దొంగ రిజిస్ట్రేషన్ చేసి దానిపై రుణాన్ని పొందినట్టు సమాచారం. ఈ రుణం ఎంతకూ తీర్చకపోవటంతో బ్యాంకులు నోటీసులు ఇవ్వటం ప్రారంభించాయి. దాదాపుగా బ్యాంకుకు రూ. 200 కోట్ల మేర వడ్డీతో సహా చెల్లించాల్సి ఉందని తెలిసింది. ఈ వ్యవహారం కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకి వచ్చింది.

Walk-In-Interview
ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో షెడ్యూలింగ్ డిపార్ట్‌మెంట్ నందు షెడ్యూలింగ్ అసిస్టెంట్ గా పనిచేయుటకు అనుభవము, అర్హత గల ఉత్సాహవంతులైన యువకులు కావలెను.
పత్రికారంగంలో అనుభవంగల వారికి ప్రాధాన్యత.
అర్హత : ఇంటర్ / డిగ్రీ వయస్సు : 20-35 సం॥ల లోపు
ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ది. 07-04-2025 ఉ॥ 10 గంటల నుండి ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించగలరు.
ఆంధ్రజ్యోతి కార్యాలయం
AGM - ADVT : Cell : 99854 01166
పిల్లర్ నెం. 5, సితార టవర్స్, బెంజిసర్కిల్, విజయవాడ.

నలుగురిని కాపాడి..

ఇనుప గడ్డర్ల కిందపడి కాంక్రీట్ మేస్త్రీ మృతి

కృష్ణాజిల్లా మాదలవారిగూడెంలో ఘటన ▸ మృతుడిది ఏలూరు జిల్లా ఆగిరిపల్లి



కొండలు (ఫైల్)

గన్నవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): నలుగురు మహిళలను కాపాడి.. ఇనుప గడ్డర్ల కిందపడి కాంక్రీట్ మేస్త్రీ మృతి చెందిన ఘటన కృష్ణాజిల్లా గన్నవరం మండలం మాదలవారిగూడెంలో గురువారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లికి చెందిన పిల్లిబోయిన కొండలు(35) కాంక్రీట్ మేస్త్రీగా పని చేస్తున్నారు. మాదలవారి గూడెంలో ఓ ఇంటికి స్లాబు వేసేందుకు కూలీలను తీసుకువచ్చారు. కాంక్రీట్‌ను పైకి తీసుకువెళ్లేందుకు లిఫ్ట్‌ను బిగిస్తున్నారు. ఈ క్రమంలో ఇనుప గడ్డర్‌లకు ఉన్న క్లాంపులు విరిగిపోయాయి. ఆ గడ్డర్‌లు నలుగురు మహిళలపై పడిపోతుండగా.. గమనించిన కొండలు వెంటనే అక్కడకు వెళ్లి వారిని పక్కకు నెట్టివేశాడు. ఈ క్రమంలో ఆ గడ్డర్‌లు కొండలు తలమీద పడటంతో బలమైన గాయాలు అయ్యాయి. రక్త స్రావంతో ఉన్న కొండలును విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

తీరప్రాంత రక్షణ ప్రశ్నార్థకం! 8లో
- మెరైన్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత

సైఫన్ పరేషాన్! 6లో
- 400 ఎకరాల ఆయకట్టుకు ఇవే ఆధారం

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.
బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఏప్రిల్ 16 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: కర్నూలు	
027962019487	ఎ చంద్ర శేఖర్
శాఖ పేరు: హిందూపురం	
067262006589	అత్తర్ అస్మా
శాఖ పేరు: నంద్యాల	
068862004972	పల్లపు మనోహర్
శాఖ పేరు: కనిగిరి	
069862017816	మోతుకూరి కృష్ణ
శాఖ పేరు: విశాఖపట్నం- హెచ్‌ఎస్‌ఎల్	
126962002875	దినేష్ కుమార్ గుర్జార్
శాఖ పేరు: పోరంకి	
236862001951	తిరుపతి కిషోర్
శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం	
241162001214	రాజేశ్వరరావు బల్లా
శాఖ పేరు: నెల్లూరు-వేదాయపాలెం	
250362002613	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002707	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002709	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002810	చలమల వినోద్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162006827	నంబూరు వివిఎంబి నాగ ఫణీంద్ర

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000584	[illegible]
శాఖ పేరు: [illegible]	
307262002722	[illegible] శ్రీను
శాఖ పేరు: జంగమేశ్వరపురం	
307362001310	మండలపు నరసింహారావు
307362001376	మండలపు నరసింహారావు
307362001967	మండలపు నరసింహారావు
శాఖ పేరు: పలమనేరు-ఆంధ్రప్రదేశ్	
363162002408	కె సురేష్
363162002423	కె సురేష్
శాఖ పేరు: పీలేరు	
375562002355	ఎం [illegible]
శాఖ పేరు: వుయ్యూరు-ఆంధ్రప్రదేశ్	
375962002424	ఇందుపల్లి లిఖిత చంద్రిక
శాఖ పేరు: గుంటూరు	
630762031656	బ్రహ్మయ్య కర్నాటి
శాఖ పేరు: నెల్లూరు	
631062022423	షేక్ యాస్మిన్ బాబు
631062022535	షేక్ యాస్మిన్ బాబు
631062022604	షేక్ యాస్మిన్ బాబు
శాఖ పేరు: ఏలూరు	
631362011494	పూసల సాయిప్రసన్న
శాఖ పేరు: కర్నూలు- సి క్యాంప్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
756762001649	షేక్ అబ్దుర్ రెహమాన్
756762002166	షేక్ అబ్దుర్ రెహమాన్
శాఖ పేరు: విశాఖపట్నం- సీలా నగర్	
789462000204	రేళ్ల తులసీరావు
శాఖ పేరు: బెంగళూరు-సర్జాపూర్ బెల్ట్	
194962000685	నాగిరెడ్డి రాజశేఖర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- శివం రోడ్	
236262001720	గరిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్ బంజారాహిల్స్ 14	
236562002510	బోదిరెడ్డి నాగిరెడ్డి
శాఖ పేరు: కోదాడ, తెలంగాణ	
363362004881	మునగపాటి నరసింహారావు
శాఖ పేరు: హైదరాబాద్-విద్య నగర్	
568462000074	గరిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి	
631262037019	అలవాల దినేష్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- ఐడిఎ బొల్లారం రోడ్	
720462000870	బల్లెడ మధుబాబు

తేది: 05.04.2025
ప్రదేశం: చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య, కాకినాడ, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, కోదాడ, శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



జగన్మాతా శరణు..

» జాజులు, కాగడామల్లెలు, మరువంతో పుష్పార్చన

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో చైత్రమాస నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పుష్ప అర్చనల క్రమంలో ఆరో రోజైన శుక్రవారం జాజులు, కాగడా మల్లెలు, మరువంతో కనకదుర్గమ్మను అర్చించారు. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన జాజులు, మరువంతో అర్చిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దుర్గమ్మను నవరాత్రుల్లో మల్లెలు, జాజులు, సంపెంగలు, తామర, కలువ పూలతో అర్చిస్తారు. అలాగే మరువం, ధవనం, తులసి, మారేడుదళాలతో విశేషంగా అర్చిస్తారు. శుక్రవారం తెల్లని కాగడా మల్లెలు, జాజులు, మరువంతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. పుష్పార్చనలో ఆలయ అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వివిధ రకాలు పుష్పాలను సమర్పించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఇంద్రకీలాద్రి : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకోవటానికి శుక్రవారం ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. దీంతో క్యూలు బారులు రి కొండపైన, దిగువన భక్తులు కిటకిటలాడారు. దేవస్థానం అధికారులు దుర్గాఘాట్ వద్ద నుంచి కొండపైకి, మహామండపం సమీపం వరకు భక్తుల సౌకర్యం నిమిత్తం ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఈవో దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు ఆలయ ఉద్యోగులు రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టారు. చలివేంద్రాల ద్వారా భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ఉచిత ప్రసాద వితరణ నిర్వహించారు.



ఇళ్లపట్టాలు కోరుతూ స్థలాల వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

ఇళ్ల పట్టాలివ్వండి సారూ!

» తేలప్రోలులో 40 ఏళ్ల కిందట కేటాయింపు
» అప్పటి నుంచి లబ్ధిదారుల ఎదురుచూపులు
» న్యాయస్థానం ఆదేశించినా అమలు చేయటం లేదు
» ఇళ్ల స్థలాల వద్ద బాధితుల ఆందోళన

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) నలభై ఏళ్లు దాటినా ఇప్పటికీ చేతికి పట్టాలు అందలేదు. ఇళ్ల పట్టాలు ఇవ్వమని న్యాయస్థానమే ఆదేశించినా.. రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవటం లేదు! ఇంకెప్పుడు పట్టాలిస్తారంటూ శుక్రవారం తేలప్రోలులో తమ స్థలాలలో బాధితులు ఆందోళన చేపట్టారు. భూమిపై హక్కుల కోసం పోరాటం అరణ్య రోదనే అవుతోంది. రెవెన్యూ అధికారులకు విన్నవించినా కనికరించరు. జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోరు. కృష్ణాజిల్లా తేలప్రోలులోని సర్వేనెంబర్ 1176/1, 2, 3, 4, 5, 6, 1177లలోని భూముల కథ ఇది. వివరాల్లోకి వెళితే.. 1980వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిరుద్యోగ యువతను వ్యాపారవేత్తలుగా చేయటం కోసం ఒక కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. అప్పట్లో సమితులు, తాలూకాల వ్యవస్థ ఉండేది. కృష్ణాజిల్లాలో గన్నవరం సమితి పరిధిలో తేలప్రోలులో నిరుద్యోగ యువత కోసం దాదాపుగా తొమ్మిది ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించింది. గన్నవరం సమితి పరిధిలోని కానుమోలు, ఆరుగొలను, తేలప్రోలు, సూరంపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, రామన్నగూడెం, చిక్కవరం ఇలా పలు గ్రామాలకు చెందిన 100 మంది నిరుద్యోగులను ఎంపిక చేసి వారికి వివిధ అంశాల మీద శిక్షణ కల్పించింది. అప్పట్లో కోళ్ల ఫారాల పెంపకానికి సంబంధించి ఎక్కువగా శిక్షణలు ఇవ్వటం జరిగింది. ప్రస్తుత గన్నవరంలోని ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రాంగణంలోనే నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన నిరుద్యోగులకు తేలప్రోలులోని సర్వే నెంబర్ 1176 / 1, 2, 3, 4, 5, 6, 1177లలోని 9 ఎకరాలను పది సెంట్ల చొప్పున నిరుద్యోగులకు కేటాయించారు. నిరుద్యోగులు కోళ్ల ఫారాలను పెట్టుకునేందుకు వారికి ఇచ్చిన ప్లాట్లలో షెడ్లు వేయించి ఒక్కొక్కరికి 300 కోళ్ల చొప్పున ఇచ్చారు. ఇలా దశాబ్ద కాలం కోళ్లఫారాల వ్యాపారాలు సజావుగానే సాగాయి. దివిసీమ ఉప్పెన సందర్భంలో అప్పట్లో కోళ్ల ఫారాలు కొట్టుకుపోయాయి. దీంతో వారంతా రోడ్డున పడ్డారు. ఫారాలను పునరుద్ధరించటానికి ఆర్థిక సమస్యలు ఏర్పడటం, వాతావరణ పరిస్థితులు ప్రతి కూలంగా ఉండటంతో వీరంతా ముందుకు అడుగు వేయలేకపోయారు. కుటుంబ పోషణ కూడా భారంగా మారింది. కాల క్రమంలో తమ స్థలాలను స్వాధీనంలోకి తీసుకుని సాగు చేసుకుంటున్నారు. మరికొందరు ఇళ్లు వేసుకుని జీవనాధారం గడుపుతున్నారు. తగిన స్థోమత లేక ఇంకా యాభై శాతం మంది ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. స్థలాలు ఉండి కూడా పట్టాలు లేకపోవటం వల్ల పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఫంక్షన్లు వంటివి చేసుకోవటానికి ఈ స్థలాలు దేనికీ పనికిరావటం లేదు. భూములు తమవి కావటం వల్ల న్యాయస్థానాల తీర్పులను దృష్టిలో ఉంచుకుని ఇళ్ళ పట్టాలుగా ఇవ్వమని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం వీరి మొర ఆలకించటం లేదు.

చేజారిన పంట

(5వ పేజీ తరువాయి)

ఎలాంటి ఇబ్బంది ఉండదని, నీరు అందుబాటులో లేకపోవడంతో ఎండల తీవ్రతకు ఉప్పు ప్రభావం భూమిపైకి వచ్చి త్వరితగతిన వరిపైరు చనిపోయిందని రైతులు అంటున్నారు. గుడివాడ, నందివాడ, మచిలీపట్నం దక్షిణ మండలంలోని చేపల చెరువులకు పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేసిన అధికారులు.. తాళ్లపాలెంలోని వరి పంటకు మాత్రం సాగునీటిని విడుదల చేయకుండా మిన్నకుండిపోయారని రైతులు వాపోతున్నారు. దీంతో పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిని కోల్పోయామని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

సైఫన్ పరేషాన్!


400 ఎకరాల ఆయకట్టుకు ఇవే ఆధారం

» 50 ఏళ్ల క్రితం స్వచ్ఛందంగా నిర్మించుకున్న రైతులు
» శిథిలావస్థకు చేరి మూడేళ్లయినా పట్టని పాలకులు, అధికారులు
» తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు
» 1, 2 బ్రాంచ్‌ల పరిధిలో ప్రశ్నార్థకంగా సాగు

సాగునీరందించేందుకు రైతులు స్వచ్ఛందంగా విరాళాలు వేసుకుని 50 సంవత్సరాల క్రితం నిర్మించిన సైఫన్ విరిగి మూడేళ్లయినా గత వైసీపీ పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు పట్టించుకోకపోవటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా సైఫన్ల పునర్నిర్మాణాలు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

(మోపిదేవి, ఆంధ్రజ్యోతి)

మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి గ్రామంలో 9వ నెంబర్ పంట కాలువ పరిధిలోని 1, 2 బ్రాంచ్ ఆయకట్టులో 50 సంవత్సరాల క్రితం రైతులు స్వచ్ఛందంగా సైఫన్ నిర్మించుకున్నారు. సమస్యను రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవటంతో రూ2 లక్షల విరాళాలు సేకరించి రెండు బ్రాంచ్‌ల పైన సైఫన్‌లను నిర్మించారు. నాటినుంచి 400 ఎకరాల ఆయకట్టు 9 నెంబర్ సాగునీటి కాలువ ద్వారా పంటలు సాగు చేస్తున్నారు. ఇటీవల మూడేళ్ల క్రితం రెండు సైఫన్‌లు పూర్తిగా శిథిలమై విరిగిపోయాయి. నాటి నుంచి అధికారులకు తెలియజేసినా పునర్నిర్మాణానికి నిధులు లేవంటూ దాటవేశారు. దీంతో రైతులు తాత్కాలికంగా ప్లాస్టిక్ పైపులను ఏర్పాటు చేసుకుని అంతంత మాత్రంగా వస్తున్న నీటితో ఆయిల్ ఇంజన్ల ద్వారా సాగు చేస్తున్నారు. ప్రస్తుతం సాగుకే ఆర్థిక భారం కాగా, ఆయిల్ ఇంజన్లు మరింత ఖర్చవుతోందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1, 2 బ్రాంచ్‌ల పరిధిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సైఫన్‌లు అరకొరగా నీరు వస్తున్నాయని, రూ.15 లక్షల వ్యయంతో అంచనాలు వేసి అధికారులు, ప్రజాప్రతినిధులకు నివేదించినట్టు రైతులు తెలిపారు. దీనికి డ్రెయినేజీ శాఖ తమకు సంబంధం లేదని చెప్పగా, ఇరిగేషన్ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్నారు. 9/1, 9/2 బ్రాంచ్ కాలువల నుంచి మంగళవాని శింకు డ్రెయిన్ మీదుగా సైఫన్ నిర్మించాల్సి ఉంది. ఈ వేసవిలోనైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సైఫన్లు పునర్నిర్మించాల్సిందిగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



శిథిల సైఫన్ చూపుతున్న ఆయకట్టు రైతులు



9/2 బ్రాంచ్ వద్ద శిథిలమైన సైఫన్ స్థానంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పీవీసీ పైపు

నిర్మాణాలు సత్వరం చేపట్టాలి



- వేములపల్లి సుభాష్ చంద్రబోస్

9/1, 9/2 బ్రాంచ్ కాలువల నుంచి మంగళవాని శింకు మీదుగా ఉన్న సైఫన్లు శిథిలమై మూడేళ్ల గడిచింది. నాడు వైసీపీ ప్రభుత్వం దృష్టికి సైఫన్ల నిర్మాణ విషయం ఆయకట్టు రైతులు తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. మూడేళ్లుగా పంటలు సాగు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యేలోగా శిథిలమైన సైఫన్లు స్థానంలో కొత్తవి నిర్మించాల్సిందిగా కోరుతున్నాం.

సైఫన్లు లేకుంటే సాగు కష్టమే



- కూరపాటి నరేష్

పెదకళ్లేపల్లిలో 9వ నెంబర్ కాలువ నుంచి మంగళవానిశింకు డ్రెయిన్ మీదుగా ఉన్న సైఫన్లు నూతనంగా నిర్మించని పక్షంలో సాగు చేయటం కష్టమే అవుతుంది. ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుకుని పంటలు పండిస్తున్నాం. ఆయిల్ ఇంజన్ల ద్వారా రైతులు తీవ్ర భారాన్ని మోయాల్సి వస్తున్నది. అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సైఫన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

» పర్యవేక్షించిన కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యేలు సౌమ్య, తాతయ్య

చందర్లపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం ఉదయం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు సీఎం హాజరవుతున్న సంగతి విదితమే. ఈమేరకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది శుక్రవారం ఉదయం గ్రామంలో హెలిప్యాడ్, అక్కడి నుంచి ప్రజావేదిక స్థలం, గురుకుల పాఠశాల వరకూ ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌తో పాటు పీ4 కార్యక్రమం, కార్యకర్తల సమావేశాల కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. రహదారుల వెంట పారిశుధ్య పనులు పూర్తిచేశారు. కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసులు గ్రామాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏమైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే తక్షణం వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ నందిగామ ప్రభుత్వ వైద్యశాల సిబ్బందిని ఆదేశించారు.



ముప్పాళ్ల గ్రామంలోఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు సౌమ్య, తాతయ్య



సిద్ధమైన సభా వేదిక

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

శనివారం ఉ.10.15లకు సీఎం చంద్రబాబు ఉండవల్లి నివాసం నుంచి హెలికాప్టర్‌లో ముప్పాళ్ల చేరుకుంటారు. 11 గంటల వరకు ముఖ్యనేతలతో చర్చల అనంతరం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో 30 నిముషాల పాటు ముఖాముఖి నిర్వహిస్తారు. 11.46కు ప్రజావేదికకు చేరుకుని 1.34 గంటల వరకూ కార్యక్రమాలలో పాల్గొంటారు. తొలుత జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పించి అనంతరం విద్యార్థులకు లాప్‌ట్యాప్‌ల పంపిణీ, చెప్పుల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన, తర్వాత ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. అనంతరం విశ్రాంతి తీసుకుని తిరిగి 3.34 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. 4.20కి హెలిప్యాడ్ నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ సీపీ రాజేంద్రబాబు ఆధ్వర్యంలో ముప్పాళ్ల గ్రామంలో పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పలు ఆంక్షలు విధించారు. నందిగామ నుంచి చందర్లపాడు వెళ్లే వాహనాలను డీవీఆర్ కాలనీ, అడవిరావులపాడు, కోనాయపాలెం, బొబ్బిళ్లపాడు మీదగా చందర్లపాడు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఏటూరు, చింతలపాడు, తోటరావులపాడు, తుర్లపాడుల నుంచి నందిగామ, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి కంచల, కీసర మీదగా ఏర్పాట్లు చేశారు. నందిగామ నుంచి చింతలపాడు, ఏటూరు, తుర్లపాడు వెళ్లే వారు కేతవీరునిపాడు మీదగా తుర్లపాడు వైపు వెళ్లాలని సూచించారు. రోడ్డు పక్కన ఇళ్లలోని ప్రజల కదలికలపై నిఘా పెట్టారు. రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు.

ట్రస్టు భూములపై..

(5వ పేజీ తరువాయి)

జనవరి 22, 1982లో రిజిస్టర్ అయి ఉంది. కాబట్టి ఈ పబ్లిక్ ట్రస్ట్ అనేది దేవదాయ శాఖ పరిధిలోకి రావటం జరిగింది. ఈ ట్రస్ట్‌కు సంబంధించిన భూములను అంతకు పూర్వమే అప్పటి ట్రస్టీలుగా వ్యవహరించిన వారు లీజులకు ఇచ్చారు. పటమట ప్రాంతం ఒక గ్రామంగా ఉన్న రోజుల్లో ఈ లీజు వ్యవహారం జరిగింది. గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టుకు చెందిన భూములకు సంబంధించి ఒక ఎకరం ఒకరికి లీజుకు ఇవ్వగా, మరో 3.92 ఎకరాల భూమిని ఆంధ్రా ఆయిల్స్ అండ్ ఫెర్టిలైజర్స్, సురేంద్ర కాటన్ ఆయిల్ మిల్స్ సంస్థలకు లీజుకు ఇచ్చారు. అప్పట్లో వీటిని కారుచౌకగా లీజులకు ఇవ్వటం జరిగింది. కాలక్రమంలో పటమట కాస్తా విజయవాడ నగరంలో అత్యంత ధనికమైన ప్రాంతంగా అభివృద్ధి చెందింది. దీంతో గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు భూములకు కూడా విలువ పెరిగింది. రూ.250 కోట్ల పైబడి ఈ భూములకు ధర పలుకుతోందంటే అర్థం చేసుకోవచ్చు.

దేవదాయశాఖ అధికారులపై ఒత్తిడి

దేవదాయశాఖ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ భూములు దేవదాయ శాఖ పరిధిలోకే రావన్న వాదనలను నాడు తెరమీదకు తీసుకువచ్చినట్టు సమాచారం. ఈ వాదనలు తీసుకురావటం వెనుక మాజీ మంత్రి వెలంపల్లి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం అప్పటి దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు తెలియటంతో ఆయన ఆదేశాల మేరకు దేవదాయశాఖ అధికారులు విజయవాడ నగర పరిధిలోని సత్రాలు, చారిటబుల్ ట్రస్టులు వంటి వాటికి సంబంధించి తగిన నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించటం జరిగింది. ఈ క్రమంలో మచిలీపట్నం రాబర్ట్‌సన్ పేటలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో సుబ్బారెడ్డి గోవింద రాజులు ధర్మ ఈనాం ట్రస్ట్ భూములకు సంబంధించి లోతుగా అధ్యయనం చేసి అప్పటి ఎన్టీఆర్ జిల్లా దేవదాయశాఖ అధికారికి సవివరమైన నివేదికను అందించారు. ఈ నివేదికపై స్థానిక దేవదాయ శాఖ అధికారులను తదుపరి చర్యలు తీసుకోకుండా మాజీ మంత్రి వెలంపల్లి ఒత్తిడి తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. దేవదాయ శాఖ మంత్రిగా కొట్టు సత్యనారాయణ రాకపోయి ఉంటే ఈ భూములు ఎప్పుడో అన్యాక్రాంతమైపోయి ఉండేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. గోవిందరాజులు ధర్మ ఈనాం ట్రస్టు వ్యవహారంలో మాజీ మంత్రి వెలంపల్లి డబుల్ గేమ్ కూడా ఆడినట్టుగా తెలుస్తోంది. ఇటు లీజుదారులతో పాటు అటు వారసులకు కూడా సహాయ సహకారాలు అందించినట్టుగా విమర్శలు ఉన్నాయి.

'ఆంధ్రజ్యోతి' కథనంతో అధికారుల్లో కదలిక

ట్రస్టీ వారసులు కూడా ఈ భూములను అమ్ముకునేందుకు వీలుగా అనుమతులు ఇవ్వాల్సిందిగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పబ్లిక్ ట్రస్ట్‌గా ఉన్న భూములను అమ్ముకోవటానికి అవకాశం లేదని విచారణాధికారి స్పష్టం చేశారు. దీంతో పాటు గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టుకు చెందిన ట్రస్టీ దేవదాయ చట్టం 30/87లోని సెక్షన్ 28(1)లో ఏ ప్రకారం సంస్థ ఆస్తులను కాపాడలేకపోయారని, ట్రస్టు ఆశయాలను నెరవేర్చలేదని, చట్టవిరుద్ధంగా నష్టం కలిగించే చర్యలు తీసుకున్నారని తన రిపోర్టులో పొందుపరుస్తూ ట్రస్టీకి సెక్షన్ 28(2) ప్రకారం ముందుగా నోటీసు ఇచ్చి వారి నుంచి సరైన సమాచారాన్ని తీసుకున్న తర్వాత దేవదాయ చట్టం 28(3) ప్రకారం ఆ ట్రస్టీని తాత్కాలికంగా తొలగించి వేరే ట్రస్టీని నియమించాల్సిన అవసరం ఉందని తన నివేదికలో పేర్కొన్నారు.

అలాగే ట్రస్టు ఆస్తులను అమ్మకానికి సంబంధించిన చర్యలను కూడా రద్దు చేసి, తిరిగి రాబట్టాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. కానీ ఈ నివేదిక ప్రకారం దేవదాయ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికి మాజీ మంత్రి ఒత్తిడే ప్రధాన కారణమని తెలుస్తోంది. గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు భూములపై 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల 'రూ.250 కోట్ల పబ్లిక్ ట్రస్ట్ భూమి గోవిందా!' అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై దేవదాయ శాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. అంతకు ముందు వరకు దేవదాయశాఖ ఉన్నతాధికారులు కూడా ఈ ట్రస్ట్ దేవదాయశాఖకు సంబంధం లేదన్న వాదనలు తెర మీదకు తీసుకువచ్చారు. 2023లో ఈ భూములకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లా దేవదాయ శాఖ అధికారికి ఇది దేవదాయచట్టం పరిధిలోకి వస్తుందని, పబ్లిక్ ట్రస్టు అని నివేదిక ఇవ్వటం జరిగింది. ఈ నివేదిక బయటకు రావటంతో దేవదాయ శాఖ అధికారులు విచారణకు ఆదేశించారు.



బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకిన వారికోసం ఏర్పాటు చేసిన బెడ్స్

ప్రభుత్వాసుపత్రిలో 10 పడకలతో

బర్డ్ ఫ్లూ ఐసోలేషన్ వార్డు

ప్రభుత్వాసుపత్రి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఈమధ్య కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న వ్యాధి బర్డ్ ఫ్లూ. వ్యాధి తీవ్రతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో 10 పడకల స్పెషల్ ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేసినట్టు జీజీహెచ్ సూపరింటిండెంట్ ఏవీ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ప్రభుత్వం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి, స్పెషల్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీఎంఈ ఆదేశాల మేరకు 10 పడకలకు సంబంధించి వెంటిలేటర్లు మల్టీపారామానిటర్లు ఏర్పాటు చేశారన్నారు. అంతేకాక ఈ విభాగానికి పల్మనాలజీ డాక్టర్ సుధీనాను హెచ్‌వోడీగా నియమించి తక్షణ బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఉన్నట్టు అనుమానం ఉంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విజయవాడ జీజీహెచ్ ప్రత్యేక వార్డు, మంచాలు, వైద్యసేవలు అందుతున్న విషయాన్ని తెలియజేయాలని ఆయన కోరారు.



స్వరపేటిక ఆపరేషన్ చేసిన రోగితో వైద్యులు

విజయవంతంగా స్వరపేటిక శస్త్రచికిత్స

ప్రభుత్వాసుపత్రి : ప్రభుత్వాసుపత్రిలో రోగికి స్వర పేటిక శస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తిచేశారు. భీమడోలు మండలం ఆగడాలకు చెందిన ఎస్.పవన్ కల్యాణ్ (35) ప్రమాదంలో స్వరపేటిక దెబ్బతిని పూర్తిగా మూసుకుపోయింది. బాధితునికి ఆరోగ్యశ్రీ కార్డు లేనందున ఆసుపత్రి సూపరింటిండెంట్ ఏవీ రావు రూ.50 వేల విలువ చేసే టి.ట్యూబ్‌ను ముంబాయి నుంచి శస్త్రచికిత్స నిమిత్తం తెప్పించారు. శుక్రవారం ప్రొఫెసర్, ఈఎన్‌టీ విభాగాధిపతి డాక్టర్ కొణిదె రవి ఆధ్వర్యంలో రోగికి షియన్ - యానల్ టెక్నిక్ ద్వారా టి.ట్యూబ్ (స్టెంట్)ని అమర్చి స్వరపేటిక ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ అనంతరం రోగి మాట్లాడుతున్నాడని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ విజయవంతం చేసినందుకు సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.అశోక్‌కుమార్, సూపరింటిండెంట్ డాక్టర్ ఏవీ రావులు వైద్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'ఎత్తి' పోతున్నాయి!

(5వ పేజీ తరువాయి)

పెద్దయెత్తున నిధులు తీసుకువచ్చి కృష్ణా, మునేటి నదులపై ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. ఫలితంగా మెట్ట ప్రాంతంలో రైతులు బంగారు పంటలు పండించారు. గత టీడీపీ ప్రభుత్వంలోనూ జలవనరులశాఖ ద్వారా ఈ పథకాలన్నింటినీ కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చారు. ఆ ఐదేళ్ల కాలంలో ఎన్టీఆర్ జిల్లాలోని పలు పథకాల మరమ్మతులకు రూ.80 కోట్ల నిధులు ఇచ్చి ఆదుకున్నారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో ఎత్తిపోతల పథకాలకు గ్రహణం పట్టింది. కనీస మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వకపోగా, పథకాల సొమ్మును నొక్కేసి శిథిలావస్థకు చేర్చారు.

పాడుబడ్డ వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం

మూడు దశాబ్దాల క్రితం ఊహకు కూడా అందని విధంగా వేదాద్రి వద్ద టీడీపీ హయాంలో ఎత్తిపోతల పథకం నిర్మించారు. కృష్ణానది నుంచి 130 మీటర్ల ఎత్తుకు నీటిని తోడి అక్కడి నుంచి గ్రావిటీపై 4300 మీటర్లు పైపుల ద్వారా కొండలు, గుట్టలు దాటుకుంటూ కృష్ణా జలాలు పంట పొలాలకు పారించారు. ఇది ఒక ఇంజనీరింగ్ అద్భుతంగా అందరూ కొనియాడారు. రెండు విడతలుగా జరిగిన ఈ పథకం నిర్మాణం ద్వారా 17 వేల ఎకరాలు స్థిరీకరించబడింది. 2300 అశ్వసామర్థ్యం గల మోటార్ల ద్వారా సుమారు 350 క్యూసెక్కు నీటిని నిరంతరం అందించారు. అటువంటి మహోన్నతమైన ఈ పథకాన్ని వైసీపీ పాలకులు నాశనం చేశారని విమర్శలు ఉన్నాయి. మోటార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో 17 వేల ఎకరాలు బీడువారుతున్నాయి.

సీఎం చంద్రబాబు పర్యటనపై రైతుల ఆశలు

జిల్లా వ్యాప్తంగా వేదాద్రితో పాటు జిల్లాలో మొత్తం 74 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వీటి ఆయకట్టులో సుమారు 70 వేల ఎకరాల భూమి సాగవుతోంది. ఈ పథకాల్లో చాలా వరకూ మరమ్మతులకు గురై ఉన్నాయి. కొన్ని పథకాలను రైతులు అతికష్టం మీద నడుపుతుండగా, కొన్ని పథకాలు పూర్తిగా పాడయ్యాయి. ఇటీవల ఐడీసీ అధికారులు నిర్వహించిన సర్వేలో ఈ పథకాలన్నీ మరమ్మతులు చేయించాలంటే వంద కోట్ల వరకూ అవసరం ఉంటుందని అంచనా వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నదాతల ఆశలు చిగురించాయి. నిధుల కోసం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఇప్పటికే పలు మార్లు సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తులు చేశారు. ఈ నేపథ్యంలో నందిగామ పర్యటనకు సీఎం చంద్రబాబు వస్తున్నారని తెలిసి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాలకు నిధులు ఇచ్చి ఆదుకుంటారని ఆశిస్తున్నారు.

సుబాబుల్ రైతులకు చేయూత అవసరం

నందిగామ నియోజకవర్గంలో యాభైశాతానికిపైగా రైతులు సుబాబుల్ సాగు చేస్తున్నారు. పేపర్ కంపెనీలు, దళారులు దశాబ్దాలుగా రైతులను దోచుకుంటున్నారు. ఇటీవల విస్తీర్ణం తగ్గడంతో కంపెనీలు ధర పెంచాయి. ఖర్చులు పోను ఏడు వేల రూపాయలు రైతులకు అందాయి. ఆశించిన ధర వస్తుండటంతో రైతులు తిరిగి సాగు ప్రారంభించారు. విస్తీర్ణం పెరగడంతో కంపెనీలు ధర తగ్గించాయి. కేవలం 4,500 మాత్రమే ఇస్తున్నాయి. దీంతో రైతులు నష్టపోతున్నారు. ధర స్థిరీకరణతో పాటు గత టీడీపీ హయాంలో ప్రకాశం జిల్లాలో నిర్మించ తలపెట్టిన ఏషియన్ పేపర్ మిల్లు నిర్మాణానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పరిశ్రమల ఏర్పాటుతోనే యువతకు ఉపాధి

నియోజకవర్గంలో వనరులు ఉన్నప్పటికీ పెద్దగా పారిశ్రామికీకరణ జరగలేదు. రెండు, మూడు పరిశ్రమలు మాత్రమే ఏర్పడ్డాయి. యువతకు ఉపాధి కరువైంది. గత టీడీపీ ప్రభుత్వంలో నందిగామ మండలం పెద్దవరం వద్ద 1,080 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి అప్పగించి అభివృద్ధి పరిచారు. భూముల్లో పరిశ్రమల స్థాపనకు పెద్దయెత్తున దరఖాస్తులు అందుతున్న తరుణంలో ప్రభుత్వం మారింది. పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టి ఆ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాల్సి అవసరం ఉంది. కరోనా సమయంలో నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలో బల్క్‌డ్రగ్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం రెడ్‌కార్పెట్ వేసింది. ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా పరిశ్రమల ఏర్పాటుకు లైసెన్స్‌లు జారీ చేసింది. చాలా మంది లైసెన్స్‌లు కూడా పొందారు. వారందరినీ ఆహ్వానించి ఆ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాల్సి అవసరం ఉంది.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	145, 154, 165
చికెన్ విత్ స్కిన్	280
చికెన్ స్కిన్‌లెస్	290

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 450

అర్హులందరికి కార్పొరేషన్ రుణాలు : ఎంపీడీవో

గన్నవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : అర్హులందరికి కార్పొరేషన్ రుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీడీవో టి.స్వర్ణలత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, ఓసీ కార్పొరేషన్ లబ్ధిదారులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ, తొలిదశలో గన్నవరం, కేసరపల్లి, సూరంపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపామన్నారు. 650 మంది దరఖాస్తు చేసుకోగా 218 మంది హాజరైనట్లు తెలిపారు. సూపరింటెండెంట్ శకుంతల, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో టి.స్వర్ణలత

గన్నవరం ఏఎంసీ చైర్మన్‌గా గరికపాటి శివశంకర్



హనుమాన్‌జంక్షన్ ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమాన్ జంక్షన్‌కు చెందిన జనసేన పార్టీ యువనేత గరికపాటి శివ శంకర్ నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం పలు మార్కెట్ కమిటీల చైర్మన్ల జాబితాను ప్రకటించింది. ఆ జాబితాలో యువనేత గరికపాటి శివశంకర్‌కు స్థానం లభించింది. గరికపాటి గత ఎన్నికల్లో జనసేన పార్టీ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. బుడమేరు వరద బాధితులకు ఆహారం పంపిణీ, ఉచిత నేత్ర వైద్యశిబిరాలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ఆంజనేయస్వామి దీక్షకు మద్దతుగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి జంక్షన్ నుంచి పాదయాత్ర నిర్వహించారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

న్యాయాధికారి జయలక్ష్మి

గన్నవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గన్నవరం సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జయలక్ష్మి అన్నారు. మండలంలోని దావాజీగూడెం బాలికల బీసీ హాస్టల్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ, లీగల్ లిటరసీ క్యాంపులో భాగంగా శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారిణి మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌కు ఆదర్శంగా ఉండాలన్నారు. క్షణికావేశంలో చేసే తప్పులకు శిక్షలు తప్పవని, చట్టాలపై అవగాహన ఉంటే ఆ దుస్థితి రాకుండా నిరోధించ వచ్చన్నారు. చదువులో రాణించేవారికి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడకూడదని చెప్పారు. కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహితపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి రవికుమార్, కార్యదర్శి రామకూరి ప్రకాశరావు, ఉపాధ్యక్షులు ఎల్ వేణుబాబు, ఎస్జీజీ నీరజ, నల్లమోతు రమేష్, పి.శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.



దయాల రాజేశ్వరరావును అభినందిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పేద వర్గాల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలకు పెద్దపీట వేసి ప్రజారం జక పాలన సాగించడం అభినందనీయమని ఏపీ మాల సంక్షేమ ఆర్థిక సహకార సంస్థ డైరక్టర్ రాజేశ్వరరావు అన్నారు. దయాల రాజేశ్వరరావు డైరక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గురువారం రాత్రి జంక్షన్‌లో కాకులపాడు డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేశ్, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్‌కుమార్, బాపులపాడు యూనిట్ ఇన్‌చార్జి చలసాని శ్రీని వాసరావు, మొవ్వా వేణుగోపాల్, మాతంగి వెంకటేశ్వరరావు, కొల్లూరి చంద్రకాంత్, చేబత్తిన వంశీ, పలువురు కార్యకర్తలు అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వేసవి శెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు బాపులపాడు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం టీవీ.నాగేశ్వరరావు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్‌ను ఇంటర్ విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు 7,8న

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందడానికి దరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 7, 8 తేదీల్లో బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు బాపులపాడు ఎంపీడీవో కె.జోగేశ్వ రరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండలంలో 763 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. 7న ఆరుగొలను, బిళ్లనపల్లి, తిప్పనగుంట, బొమ్ములూరు, చిరివాడ దంటగుంట్ల, కాకులపాడు, కానుమోలు, కొయ్యూరు, మడిచర్ల, మల్లవల్లి, ఓగిరాల, పెరికీడు, ఆర్యేపేట, రామన్న గూడెం, రేమల్లె. 8న బండారుగూడెం, అంపాపురం, బాపులపాడు, కోడూరుపాడు, ఏ.సీతా రాంపురం, వీరవల్లి, వేలేరు గ్రామాలకు మౌఖిక పరీక్షలు జరపనున్నట్లు తెలిపారు.

అకాల వర్షం.. బర్లి రైతుకు నష్టం

- తడిసి నల్లగా మారిన వైట్ బర్లి పొగాకు
- ఎకరానికి రూ.లక్ష ఖర్చు
- అంతా నష్టమే అంటున్న రైతులు



వర్షానికి తడిసి నల్లబడిన బర్లి పొగాకును చూపుతున్న రైతులు

గన్నవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : లాభసాటిగా ఉంటుందని ఆశపడి కొత్త పంట వైట్ బర్లి పొగాకును సాగు చేస్తే ఆదిలోనే హంసపాదుల అకాల వర్షం దెబ్బతీసింది. గురువారం కురిసిన అకాల వర్షానికి బర్లి పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పగలు, రాత్రి వర్షం కురవటంతో పొగాకు అంతా తడిసిపోయింది. తడిసిన పొగాకు నల్లగా మారింది. మండలంలోని గొల్లనపల్లి, బీబీగూడెం గ్రామాల్లో పలువురు రైతులు వైట్ బర్లి పొగాకును సాగు చేస్తున్నారు. మరో వారంలో పంట చేతికి వస్తుందని ఆశపడుతున్న రైతులను అకాల వర్షం దెబ్బతీసింది. కౌలుకు తీసుకుని మరి పొగాకు సాగు చేస్తుంటే వర్షానికి పొగాకు తడిసి కుళ్లిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రూ.లక్ష ఖర్చు అయ్యిందని చెబుతున్నారు. మొదటి నుంచి ప్రకృతి సహకరించగా పంట కూడా బాగా పండింది. అధిక లాభాలు వస్తాయని, ధర కూడా ఎక్కువగానే ఉండటంతో రైతులు ఎంతో ఆశగా ఉండగా వారి ఆశలు ఆవిరైపోయాయి. పొగాకు తాళ్లకు పట్టాలు కప్పుదామని అనుకునే సమయానికి వర్షం పెరిగింది. రాత్రి కూడా వర్షం పడటంతో ఉదయం వచ్చి చూడగా పొగాకు పందిరి నేలబడింది. దానిని లేపేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. అదనపు ఖర్చు అయ్యిందని చెబుతున్నారు. పొగాకు నల్లబడటంతో ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు. గత ఏడాది ఐటీసీ వారు క్వింటా రూ.15500 చొప్పు కొనుగోలు చేశారు. ధర ఎక్కువగా ఉందని లాభసాటిగా ఉందని సాగు చేయటం మొదలుపెడితే దయనీయ పరిస్థితికి వస్తామని అనుకోలేదని రైతులు వాపోయారు. ఎకరానికి కౌలు రూ.24వేలు ఉందని, నష్టపోయిన పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకు వెళతామని రైతులు చెబుతున్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి



వైట్ బర్లి పొగాకు సాగు చేసిన రైతులను ఆదుకోవాలి. అకాల వర్షానికి పొగాకు పందిరి పడిపోయింది. నీళ్లు నిలిచిపోవటంతో పొగాకు కొంతమేర నీళ్లలో ఉండటంతో కుళ్లిపోయింది. కొనేవారు కొనరు వారం రోజులు ఆగితే తీసి చెక్కులు తొక్కుకునే వాళ్లం. పొగాకు తడిచిపోయే సరికి చాలా నష్టం వాటి ల్లింది. ఒక వేళ కొనేవారి దగ్గరకు తీసుకు వెళ్లిన ఈ పంటను చూడరు. పెట్టుబడి కూడా రాదు.

-తమ్మిశెట్టి రఘుబాబు, రైతు

పెనమలూరు అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పోరంకిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన పెనమలూరు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పెనమలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ నగర్ వరకు రూ. 50 లక్షలతో నిర్మించనున్న డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెనమలూరు గ్రామానికి టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి 1.75 కోట్లు ఖర్చు చేశామన్నారు. మహిళా మండలి రోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. లక్షల వ్యయంతో పెనమలూరు చోడవరం రహదారిని అతి తక్కువ కాలంలో పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, బొమ్మిడి అన్నపూర్ణ పాల్గొన్నారు.

రూ. 30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం

పోరంకిలో రూ. 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. పోరంకిలో మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, టీడీపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు, జనసేన మునిసిపాలిటీ అధ్యక్షుడు తాతపూడి గణేష్, బోడె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు బాబూ జగ్జీవన్‌రాం విగ్రహావిష్కరణ

బాబూ జగ్జీవన్‌రాం 117వ జయంతి సందర్భంగా నేడు తాడిగడప సెంటర్లో జగ్జీవన్‌రాం విగ్రహాన్ని యువనేత బోడె వెంకట్రామ్, టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు ఆవిష్కరించనున్నారు. టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే కార్యాలయం పిలుపునిచ్చింది.

అన్నిదానాల్లోకి విద్యాదానం గొప్పది

కంకిపాడు : అన్నిదానాల్లోకి విద్యాదానం గొప్పదని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోలవెన్నులో జిల్లా పరిషత్ పాఠశాల స్థాపించిన దాత అడుసుమిల్లి నాగయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడె ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ, కోలవెన్నులో జిల్లా పరిషత్ పాఠశాలకు అవసరమైన స్థలాన్ని ఇవ్వడమే కాకుండా పాఠశాల ఏర్పాటుకు అడుసుమిల్లి నాగయ్య విశేషంగా కృషి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ చోరగుడి సురేష్, స్థానిక టీడీపీ నాయకులు జగదీష్, సుబ్బారావు, శేషగిరి, అడుసుమిల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 15 వరకు సాగర్ నీరు విడుదల చేయాలి



ఈదర రెగ్యులేటర్ వద్ద నీటిని పరిశీలిస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నాగార్జున సాగర్ ఎడమ కాలువకు ఏప్రిల్ 15 వరకు జలాలు పంపిణీ చేయడంతో పాటు ఉన్న డిశ్చార్జిని 2వేల క్యూసెక్కులకు పెంచాలని తెలంగాణా ప్రభుత్వాన్ని కోరినట్లు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ తెలిపారు. సాగర్ ఎడమ కాలువ 3వ జోన్‌కు తెలంగాణా ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం నూజివీడు బ్రాంచీ 0.కి.మీ నుంచి 26వకి.మీ వరకు నీటి విడుదలను గోపాలకృష్ణా అధికారులు, డీసీ చైర్మన్లు, సాగు నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి పరిశీలించారు. ఆగిరిపల్లి మండలం ఈదర దగ్గర 26.988 కి.మీ వద్ద రెగ్యులేటర్ దగ్గర నీటి విడుదలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ డీఈఈ కె.సీతారావమ్మ, రెడ్డిగూడెం, నున్న, మడిచర్ల, ముసునూరు, డీసీ చైర్మన్లుకొల్లి శ్రీనివాస్‌రెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, దేవినేని సత్యనా రాయణ, రాపర్ల బాలకృష్ణ. రెడ్డిగూడెం, నున్న డీసీ వైస్ ప్రెసిడెంట్లు యర్రా వెంకటశ్రీనివాసరావు, ఉప్పు వెంకటేశ్వరరావు. రామన్న గూడెం, చంద్రాల నీటి సంఘాల అధ్యక్షులు పల్లగాని నాగేంద్రరావు, రాయల సాంబశివరావు పాల్గొన్నారు.

గండిగుంటలో చెత్త తొలగింపు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]



ఉయ్యూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గండిగుంట పంచాయతీ పరిధిలో చెత్త తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ పరిధిలో కొన్ని రోజులుగా చెత్తకుప్పల తొలగింపు పనులు జరుగక పోవడంతో రోడ్డప క్కన చెత్తకుప్పలు పేరుకు పోవడంతో పాటు తడి పొడి చెత్తసేకరణ జరగక గ్రామస్థులకు అసౌకర్యం కలుగుతున్న వైనాన్ని చెత్తసేకరణ అంతంత మాత్రమే శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పం దించిన అధికారులు పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం పరిసరాల్లో చెత్త వ్యర్థాలను తొలగింపు పనులు చేపట్టారు. కాగా పారిశుధ్య పనులకు తక్కువ టెండర్ వేసిన కాంట్రాక్టర్ సిబ్బందిని ఏర్పాటు చేయక పోవడం వల్ల సమస్య తలెత్తిందని పంచాయతీ కార్యదర్శి కుమార్ వివరణ ఇచ్చారు.



ఆత్కూరు సీతారామస్వామి దేవాలయాన్ని సందర్శించిన అధికారులు

ముస్తాబైన రామాలయాలు

ఉంగుటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వాడవాడలా రాములోరి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఎండోమెంట్‌శాఖాధికారుల పర్యవేక్షణలో ఆలయ కమిటీ నిర్వాహకులు సన్నాహాలు పూర్తిచేశారు ఆత్కూరు లోని శ్రీసీతారామస్వామి దేవస్థానాన్ని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నూతక్కి వెంకటసాంబశివరావు, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కోటిపల్లి అనూరాధ, ఈవో శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

పరిశ్రమల అభివృద్ధిలో విద్యార్థులే కీలకం

ప్రసాదంపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పరిశ్రమల అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త బాయన వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఎనికేపాడులోని విజయ ఇంజనీరింగ్ మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ గవర్నర్‌పేట డిపో మేనేజర్ బసవయ్య మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. కళాశాల చైర్మన్ బోయపాటి అప్పారావు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి సమాజాభివృద్ధికి తోడ్పాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ తూమాటి వెంకటేశ్వరరావు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉయ్యూరు : ఉర్రూత లూగిస్తూ బాలల నృత్యాలు, బాలికల క్లాసికల్ డ్యాన్స్‌లు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీఎంకె ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణ హోరెత్తించింది. 2కె 25 పేరుతో స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరిని అలరించాయి. స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గృహనిర్మాణ శాఖ మంత్రి కేపీ సారథి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ఉయ్యూరు చైర్మన్ సత్య నారాయణ, మాజీ చైర్మన్ పూర్ణచంద్రరావు పలువురు ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీరవల్లి చానల్‌లో పూడికతీత

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు చివరి ఆయకట్టు భూములకు అందే విధంగా చర్యలు చేపట్టినట్లు కాకులపాడు డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేశ్ తెలిపారు. శుక్రవారం ఏలూరు కాలువ పరిధిలోని వీరవల్లి చానల్ నెం-1 పూడికతీత పనులను చేప ట్టారు. డీసీ చైర్మన్ రాజేశ్ పూజా కార్యక్రమాలు నిర్వ హించి పనులు ప్రారంభిం చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన వాగులు, పంట బోదెల్లో పూడిక తీస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు ఈ పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు.



బహిరంగ ప్రకటన

నా క్లయింటు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ శిఖామణిసెంటర్, శ్రీ ప్రకాష్ టవర్స్, కాపురస్తులు,ముదిలి వెంకట యస్వంత్, తండ్రి ముదిలి రామకృష్ణ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువషెడ్యూలు ఆస్తిని కృష్ణాజిల్లా గన్నవరం మండలం, బల్లిపర్రు గ్రామ కాపురస్తులు 1) అన్నాబత్తిన వెంకటేశ్వర్లు, తండ్రి లేటు పుల్లయ్య 2) మైనేని శ్రీనివాసరావు తండ్రి లేటు శివరామయ్య 3) పొట్లూరి రాంబాబు, తండ్రి లక్ష్మణదాస్, 4) కొత్త వెంకట రమణ చౌదరి, తండ్రి మల్లిఖార్జునరావు 5) యనమదల విజయకృష్ణ తండ్రి వెంకట కృష్ణరావు, 6)తిరుమల శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వరరావు 7) కిలారి వేణుబాబు తండ్రి తిరుపతయ్య, 8) వాసిరెడ్డి వేణుగోపాల్, తండ్రి చంద్రమౌళి, గార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు నా క్లయింటు విక్రయం ఖరారు చేసికొని రిజిష్టరు దస్తావేజు వ్రాయించు కొనుటకు సిద్ధముగా వుందినారు.సదరు విక్రయ దారుల్లు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ది.15-12-2018న అన్నాపురెడి సరస్వతి భర్త లేటు వెంకటప్పరెడ్డి గారి వద్ద నుండి కొనుగోలు చేసి పూర్తి పైకమును చెల్లించి విక్రయ దస్తావేజును వ్రాయించు కొని గన్నవరం సబ్ రిజిష్టరు ఆఫీసులో రిజిష్టరు దస్తావేజు నెం:8814/2018 గా పొంది వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో వుండి వారి పేరన అడంగలు కాపీలు మార్చుకొని, వున్నటు వంటి ఈ దిగువ షెడ్యూలు ఆస్తి పై ఏమైన కోర్టు దావా తగాదలు గాని, క్లయిములు మొదలైన అభ్యంతరము లున్నచో ఈ ప్రకటన వెలువడిన 4 రోజుల లోపు ఈ క్రింది అడ్రసు కు రిజిష్టరు పోస్టు with ack duc ద్వారా లిఖిత పూర్వకంగా తెలియచేయ గలరు. ఏవిధమైన అభ్యంతరాలు రానిచో నిర్వివాద ఆస్తిగా భావించి సక్రమమైన రిజిష్టరు దస్తావేజును నా క్లయింటు పొందుటకు ఏర్పాటు చేసికొని యున్నారు. గడువు తదుపరి వచ్చు ఏలాంటి క్లైయిములు నా క్లయింట్లు ను బైండు చేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా, విజయవాడ, తూర్పు రిజిస్ట్రారు జిల్లా వారి పరిధిలో చేరిన గన్నవరం సబ్ రిజిస్ట్రారు యిలకా గన్నవరం మండలం, తెంపల్లి గ్రామ పంచాయితి ఏరియాలో చేరిన, బల్లిపర్రు గ్రామములో ఆర్.యస్ నెం:39/5రు, దాఖలా య.1-08సెంట్లు స్థిరాస్తి మెరక భూమికి హద్దులు: తూర్పు: గుడిబండ కృష్ణారెడ్డిగారి భూమి, దక్షిణం:రోడ్డు, పడమర: కొల్లూరి సంపత్ కుమార్ భూమి,ఉత్తరం: బండి సత్యన్నారాయణరెడ్డి వగైరాల భూమి,యీ హద్దులు మధ్యగల య.1-08సెంట్ల లేక హె.0.437ర్లు సిరాస్తిశేరి మెరక భూమి సదరు భూమికి లోగడ నుండిగల సాగునీరు, మురికినీరు, పారుబడి హక్కులతో గల యావత్ యీజ్ మెంటు హక్కులతో సహా.

ఇట్లు:- V.G Siva Kumar, V.V.Narayana, V.S.R Harika, Advocates, D.No.26-16-3, Vuyyuru jamidar street, Gandhinagar,Vijayawada-3 Ph:9346827728,95509 87728

Date.04/04/2025, Vijayawada.

ఆంధ్రజ్యోతి దైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్యి అకాడమి (Since 2001): **97053 35678**

AJB- 175

PLOT FOR SALE

» గుంటూరు NH5 హేయ్‌ల్యాండ్ దగ్గరలో చినకాకాని గ్రామం నందు డో.నెం. 6-188 కు సమీపమున సుమారు 160 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ **98499 77702**

AJB- 1973

» మచిలీపట్నం పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పెట్టుబడికి ఇదే సరైన సమయం. బస్టాండ్‌కి కేవలం 5 కి.మీ. పోర్ట్‌కి 3.5 కి.మీ. దూరంలో సెంటు 2.50 లక్షలు మాత్రమే. ప్లాటు సైజు 11 సెంట్లు. ✆ **77949 91455**

AJB- 968

MANAGEMENT SEATS

BPT, BSc., (MLT) సీట్లు : విజయవాడలోని ప్రముఖ కాలేజీలో 2024-25 సం.కి BPT, BSc., (MLT) మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. సంప్రదించండి : Principal 80082 80062.

AJT - 1112

WANTED

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఫీల్డ్ ఆఫీసర్ - సెక్యూరిటీ, సౌత్ ఇండియన్ చెఫ్, హౌస్ కీపింగ్ బాయ్స్, సెక్యూరిటి గార్డు, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ✆ **72888 85598**

AJB- 8

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ.290/- కలర్ 30% EXTRA

1 టౌన్: 99854 09286, పటమట: 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి: 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్: 99854 11733, గన్నవరం, కంకిపాడు: 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు ✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు ✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234



ప్రమాణస్వీకారం చేసిన క్రెడాయ్ కార్యవర్గ సభ్యులు

క్రెడాయ్ కార్యవర్గం ప్రమాణస్వీకారం

కలెక్టరేట్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : క్రెడాయ్ నూతన కార్యవర్గసభ్యులు గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణమండపంలో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఇన్స్టలేషన్ ఆఫీసర్ ఎ.నాగమల్లేశ్వరరావు ఆఫీసు బేరర్లతో ప్రమాణస్వీకారం చేయించారు.

క్రెడాయ్ ఏపీ ఛైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, అధ్యక్షుడు బాయన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాసరి రాంబాబు, కోశాధికారి కె.గోపీనాథ్, పూర్వ అధ్యక్షుడు వై.వి.రమణారావు తదితరులు పాల్గొన్నారు. క్రెడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన జి.రామ్మోహనరావు మాట్లాడుతూ క్రెడాయ్ విజయవాడకు అధ్యక్షుడిగా పనిచేసే అవకాశాన్ని ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. క్రెడాయ్ విజయవాడ సభ్యుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి, క్రెడాయ్ నేషనల్, క్రెడాయ్ ఏపీతో కలిసి పనిచేస్తామన్నారు. యూత్ వింగ్, విమెన్స్ వింగ్, అందరి సభ్యుల సహకారంతో క్రెడాయ్ విజయవాడ చాప్టర్‌కు మరింత మంచి పేరు తేవడానికి కృషి చేస్తామన్నారు.

తీరప్రాంత రక్షణ ప్రశ్నార్థకం!

● గిలకలదిండి మెరైన్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత ● పెరిగిన పనిభారం ● మూలనపడ్డ గస్తీ బోట్లు

సముద్రం మీదుగా తీవ్రవాదులు, విదేశీ చొరబాటుదారుల దేశంలోకి రాకుండా తీరంలో ఎంతో కీలకంగా వ్యవహరించే మెరైన్ పోలీస్ వ్యవస్థ సమస్యలతో సతమవుతోంది. గిలకలదిండి పోలీస్‌స్టేషన్‌లో తగినంత మంది సిబ్బంది లేరు. గస్తీ బోట్లు మూ లనపడ్డాయి. సముద్రతీరంలో నిరంతరం గస్తీ తిరిగే మెరైన్ పోలీసులకు పని భారం ఎక్కువయింది. మెరైన్ పోలీసు స్టేషన్‌కు సమస్యలు ఏడాదికి ఏడాదికి పెరుగుతున్నాయి.



గిలకలదిండిలోని మెరైన్ పోలీస్ స్టేషన్



మరమ్మతులకు గురైన మెరైన్ గస్తీ బోట్లు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం టౌన్) : గిలకలదిండిలోని మెరైన్ పోలీసుస్టేషన్‌లో గతంలో 43 మంది కానిస్టేబుళ్లు ఉండేవారు. ప్రస్తుతం ఐదుగురే ఉన్నారు. ఆరుగురు హెడ్ కానిస్టేబుల్స్‌కు ముగ్గురే ఉన్నారు. ముగ్గురు ఏఎస్సైలకు ఒకరే ఉన్నారు. గిలకలదిండితో పాటు మంగినపూడి బీచ్‌ను మెరైన్ పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు ఉన్నారు. మంగినపూడి బీచ్‌లో ఇటీవల పర్యాటకుల సంఖ్య పెరగడంతో బీచ్ వద్దే ఎక్కువ మెరైన్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.

గిలకలదిండి హార్బర్‌లో ఉండే మెరైన్ పోలీసు స్టేషన్ హార్బర్ నుంచి సముద్ర తీరంలో గస్తీ తిరిగేందుకు గతంలో మూడు మెరైన్ బోట్లను వినియోగించేవారు. ఆరేళ్లుగా మెరైన్ బోట్లు మూలనపడ్డాయి. మరమ్మతులు చేయడం లేదు. డ్రైవర్లను పంపిం చేశారు. బోట్లు తుప్పు పడుతున్నాయి. బోట్లు మూలనపడటంతో సముద్ర తీరంలో గస్తీ లేకుండా పోయింది. గిలకలదిండి హార్బర్ వద్ద అభివృద్ధి పనులు పెద్ద స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హార్బర్‌ను పర్యవేక్షించేందుకు తగినంత పోలీసు బలగాలు లేవు.

గిరిపురంలో రిడ్లే తాబేలు సంరక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించే బాధ్యత కూడా మెరైన్ పోలీసులకు అప్పగించారు. తాబేలు జాతి అంతరించపోకుం డా గిరిపురంలోని తాబేలు సంరక్షణ కేంద్రానికి అటవీశాఖతో పాటు మెరైన్ పోలీసులు సేవలందిస్తున్నారు. 2018 నుంచి పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో ఈ సమస్య ఏర్పడింది. అత్యవసర పరిస్థితుల్లో సముద్ర తీరాన్ని కాపలా కాసే మెరైన్ పోలీసు స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వణికించిన అకాల వర్షం

● ఆందోళనలో అన్నదాత
● మిర్చి రైతుకు స్వల్ప నష్టం



పట్టాలపై నిలిచిన నీటిని బయటకు పంపుతున్న మిర్చి రైతులు

జి.కొండూరు / ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షం మిర్చి రైతు లకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం పడటంతో రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. గురువారం పగలే కొందరు రైతులు కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి పంటపై పట్టాలు కప్పి పంటను కాపాడుకున్నారు. కొందరు రైతులు పట్టాలు కప్పకపోవడంతో కొన్ని చోట్ల మిర్చి తడిచిపోయింది. వర్షం పెద్దగా నష్టం చేయకపోయినా మిర్చి రైతులు మాత్రం ఆందోళన చెందారు. ఈదురు గాలులు ఎక్కువైతే మాత్రం కాయలపై కప్పిన పట్టాలు సైతం ఎగిరిపోయి మరిన్ని కాయలు తడిసేవని వాపోయారు. రెడ్డిగూడెం మండలంలో గురువారం రాత్రి వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందారు. నాగులూరు, పాతనాగులూరులో ధాన్యం రాశులపై పరదాలు కప్పి రైతులు జాగ్రత్త చేసుకునేందుకు నానా పాట్లు పడ్డారు. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు తదితర గ్రామాల్లో కోత కోసి ఆరబెట్టిన ధాన్యంపై రైతులు పట్టాలు కప్పి పంటలు కాపాడుకోగలిగారు. ధాన్యం తక్షణం కొనుగోలు చేయాలని, తేమ శాతం అడ్డుపెట్టి తక్కువ ధరకు అడుగుతున్నారని ఈలప్రోలు గ్రామానికి చెదిన వల్లూరు కిషోర్ కుమార్ అనే రైతు వాపోయాడు.

ప్రభుత్వం ఆదుకోవాలి



అసలే మిర్చికి ధర లేక ఇబ్బందులు పడుతున్నాం. అకాల వర్షం పంటను తడిపేసింది. గత రెండేళ్లుగా వరుస నష్టాలతో అల్లాడుతున్నాం. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి మిర్చిని కొనుగోలు చేయాలి.
- కొంద్రు బాబు, జి.కొండూరు

తారాస్థాయికి సీఎస్ఐ చర్చి వివాదం

● కొత్తూరు తాడేపల్లిలో కొట్టుకున్న కమిటీ నాయకులు

విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి సీఎస్ చర్చి వివాదాలు తారాస్థాయికి చేరాయి. రెండు వర్గాలుగా విడిపోయిన చర్చి కమిటీ నాయకులు ఒకరిపై ఒకరు గురువారం రాత్రి దాడులుచేసుకున్నారు. ఇరువర్గాలు దూషించుకుంటూ కొట్లాటకు దిగడంతో పలువురికి గాయాలయ్యాయి.



కొట్లాటలో గాయపడిన వారు

(ఆంధ్రజ్యోతి - చిట్టినగర్)

కొత్తూరు తాడేపల్లి సీఎస్ఐ చర్చి కమిటీ ప్రతి ఏటా చందాలు వసూలు చేసి క్రిస్మస్, నూతన సంవత్సర వేడుక ఘనంగా చేస్తారు. తరువాత లెక్కలు అప్పజెప్పి ఆ కమిటీ దిగిపోతే కొత్త కమిటీని ఎన్నుకుంటారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం మార్చి 17న లెక్కలు అప్పజెప్పి పాత కమిటీ దిగిపోయింది. కొత్త కమిటీ సమావేశం ఏప్రిల్ 3వ తేదీ రాత్రి నిర్వహించేందుకు చర్చి పెద్దలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో కమిటీకి సంబంధించిన రెండు వర్గాలు గొడవకు దిగాయి. ఒక వర్గం చర్చికి తాళం వేయగా, మరొవర్గం ఎందుకు తాళం వేశారని ప్రశ్నించడంతో వివాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. గొడవలో గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. శుక్రవారం ఇరువర్గాలకు చెందిన వారు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మూడో తేదీ రాత్రి 8 గంటలకు భోజనం చేసిన తరువాత సీఎస్ఐ చర్చిలో సమావేశం ఉందని చెప్పగా అన్నయ్య కె.సువర్ణరాజు, గొడవర్తి స్వామితో కలసి చర్చి వద్దకు కె.సుందరబాబు వెళ్లాడు. చర్చికి తాళం వేసి ఉండటంతో ప్రశ్నించగా దొండపాటి వంశీ, కిషోర్, కళ్యాణ్, రాంబాబు, శేఖర్, చిన్నబ్బాయి, ఎల్.కళ్యాణ్, సురేష్ మరికొందరు దూషించి, దాడి చేశారని తనతోపాటు అన్నయ్య సువర్ణరాజు, అడ్డువచ్చిన కుమార్తె రోజాకు తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు సుందరబాబు ఫిర్యాదు చేశాడు, చర్చి సమావేశానికి వెళ్ళిన తమను సువర్ణరాజు, స్వామి, రమేష్ మరికొందరు అసభ్యపదజాలాలతో దూషించి దాడులకు పాల్పడ్డారని మానికొండ రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గొల్లపూడిలో కామన్‌సైట్ ఆక్రమణదారులపై చర్యలు శూన్యం

గొల్లపూడి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గొల్లపూడిలో కామన్ సైట్ ఆక్రమించి దర్జాగా గ్రూప్ హౌస్ నిర్మాణం చేపట్టిన సాయితేజ రెసిడెన్సి భవన నిర్మాణం చేపట్టిన వారిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు నెలకొన్నాయి. సాయిపురం కాలనీలో సాయితేజ రెసిడెన్సీ నిర్మించిన నిర్వాహకుడు పట్టా పొందిన 400 గజాలతో పాటు పక్కనే ఉన్న పంచాయతీ కామన్ సైట్ 80 సెంట్ల స్థలంలో నుంచి 200 గజాల స్థలాన్ని కలుపుకొని ప్రహరీ నిర్మించాడు. గేట్లు పెట్టి పొడవుగా షెడ్ల నిర్మాణం చేపట్టాడు. దీనిపై పలుమార్లు పంచాయతీకి ఫిర్యాదులు అందినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. ఆక్రమించిన 200 గజాల స్థలాన్ని పంచాయతీ స్వాధీనం చేసుకోకుం డా నోటీస్ ఇచ్చి చేతులు దులుపుకుంది. పంచాయతీ కార్యదర్శి స్వరూపరాణిని వివరణ కోరగా, ఆక్రమణదారునికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాజధానిలో కాంట్రాక్టు సంస్థల సన్నాహాలు

రాజధాని నిర్మాణ పనులకు సామాగ్రి తరలి వస్తోంది. అమరావతిలో ఎటు చూసి నా నిర్మాణ సామగ్రి మెటీరియల్ దిగుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. కాంట్రాక్టు సంస్థలు తాము దక్కించుకున్న ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు ఒక్కొక్కటిగా క్షేత్ర స్థాయిలో పనులు ముమ్మరం చేశాయి. ఎక్సకవేటర్లు, ప్రొక్లెయిన్లను తీసుకొచ్చి, కార్మికులు ఉండటానికి వీలుగా తాత్కాలిక షెల్టర్లు, మరుగుదొడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నారు.



నిర్మాణ పనులు చేపట్టేందుకు మెటీరియల్‌ను దించుతున్న కాంట్రాక్టు సంస్థలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధానిలో ప్రస్తుతం సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయం ఆర్కిటెక్చర్ ఎలివేషన్ పనులు, లోపల ఇంటీరియర్ ఫినిషింగ్ పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా హ్యాపీనెస్ట్ పనులు ప్రారంభించేందుకు వీలుగా ఎన్‌సీసీ క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటోంది. నేలపాడులో తమకు కేటాయించిన స్థలంలో జీ+18 విధానంలో 12 టవర్లతో కూడిన మొత్తం 1200 అపార్ట్‌మెంట్ యూనిట్స్ ఏర్పాటుకు పెగ్‌మార్కింగ్ పనులు చేపడుతోంది. మంత్రులు, జడ్జిల బంగళాల నిర్మాణ పనులు దక్కించుకున్న బీఎస్‌ఆర్ ఇన్ఫ్రా రంగంలోకి దిగింది. మెటీరి యల్‌ను దించింది. ఇంజనీరింగ్ సిబ్బంది, పైస్థాయి ఉద్యోగుల కోసం భారీ షెడ్ పనులను కాంట్రాక్టు సంస్థ పూర్తి చేసింది. పక్షం రోజులలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనుంది. ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీల భవన సముదాయాల ఇంటీరియర్ ఫినిషింగ్ పనులను కొంత మంది సిబ్బందితో పనిచేయిస్తున్నారు. ఇక్కడ కూడా ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికుల కోసం షెల్టర్ల పనులు సాగిస్తున్నారు. భవన నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్టు సంస్థలు పని ప్రదేశాలలో బోర్లు, షెల్టర్స్ కోసం తాత్కాలిక పిల్లర్ల నిర్మాణ పనులు చేపడుతున్నాయి. నిర్మాణ ప్రాంతాలలో నీటి అవసరాలతో పాటు, కార్మికులకు మంచినీరు, ఇతర అవసరాల కోసం బోర్లను వేయిస్తున్నాయి. ఎల్‌పీఎస్ జోన్లలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి కాంట్రాక్టు సంస్థలు ఇంకా రంగంలోకిదిగలేదు. అతి త్వరలోనే అవి కూడా రంగంలోకి దిగే అవకాశం ఉంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎన్జీవో అఖిల భారత సర్వీసు అధికారుల భవనాల పనులకు ఇంకా శ్రీకారం చుట్టాల్సి ఉంది.



ఆర్యవైశ్య సమ్మేళనంలో ఎంపీ శివనాథ్, డూండీ రాకేష్ తదితరుల సంఘీభావం

టీడీపీ ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు భద్రత

విద్యాధరపురం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ప్రభుత్వం హయాంలోనే ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, భద్రత ఉంటుం దని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విద్యాధరపురం ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులోని ఎస్.కన్వెన్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ టీడీపీ ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులను చూసే తెలుసుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులుగా పుట్టటం మనందరికీ గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్య వైశ్యులకు అండగా ఉండి న్యాయం చేస్తున్నారని తెలిపారు. డూండీ రాకేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవి చేపట్టిన తరువాత వాసవి మాత అమ్మవారి కార్యక్రమం, పొట్టిశ్రీరాములుకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించటం అదృష్టమన్నారు ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గడ్డం రవికుమార్, వాసవీ ఫౌండేషన్ ఛైర్మన్ వి.వి.కె.నరసింహారావు, వాసవి సత్రం ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆరోపణలు అర్థరహితం : ఐనంపూడి సర్పంచ్

పామర్రు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న తనపై టీడీపీ నేత చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని ఐనంపూడి గ్రామ సర్పంచ్ బట్టు పరంజ్యోతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్‌తో కలిసి ఆమె మాట్లాడారు. గ్రామానికి కేంద్రం మంజూరు చేసిన రూ.20లక్షల్లో అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధమౌతున్న తరుణంలో ఐనంపూడి టీడీపీ నేత అడ్డుపడుతున్నారని ఆరోపించారు. దీనిని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా దృష్టికి తీసుకెళ్లామన్నారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేశారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, వెంటనే పరంజ్యోతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు బట్టురాఘవులు పాల్గొన్నారు.

దళిత రామం

● నాలుగు చోట్ల దళిత రామాలయాలు ● చిన్న భద్రాచలం కొటికలపూడి
● పూజారులు దళితులే ● రాములోరి కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు



కొటికలపూడి గ్రామంలోని రామాలయం

(ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం)

మైలవరం నియోజకవర్గంలో నాలుగు చోట్ల దళితులకు ప్రత్యేక రామాలయాలు ఉన్నాయి. వాటి నిర్వహణ, ఉత్సవాలు, రాము లోరి కల్యాణం మొత్తం దళితులే నిర్వహించడం ఆచారం. చిన్న భద్రాచలంగా కొటికలపూడికి పేరుంది. ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా దళిత రామాలయాలు స్వామి కల్యాణానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.

జి.కొండూరు మండలంలో మూడు దళిత రామాలయాలు

జి.కొండూరు మండలంలోను ఆత్కూరు,హెచ్.ముత్యాలంపాడు, కవులూరు గ్రామాల్లో మూడు చోట్ల రామాలయాలు ఉన్నాయి. ఈ మూడ చోట్ల కూడా దళితులే ఆలయాలను నడుపుతుంటారు. ఆలయ పూజారులు దళితులే. పెద్ద ఆలయాల్లో మాదిరిగా అన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ.

కొటికలపూడి ప్రాముఖ్యత ఇదే

కొటికలపూడి గ్రామాన్ని చిన్న భద్రాచలంగా పిలుస్తారు. కొటికలపూడిలో సుమారు 80 ఏళ్ల నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుపుతూ వస్తున్నారు. ఆది ఆంధ్రా లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ తరఫున అధ్యక్షుడు నంబూరి అంజనేయులు, కార్యదర్శి వెంటపల్లి పిన్నయ్య ఆధ్వర్యంలో నవమి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయానికి లంక భూములు సుమారు 40 ఎకరాల వరకు ఉన్నాయి. వాటి కౌలు ఆదాయంతో పెద్ద ఎత్తున నవమి వేడుకలు నిర్వహిస్తారు. ఆలయ నిర్వహణతో పాటు పూజారిగా దళితులే వ్యవహరిస్తుంటారు. రామ, కృష్ణ, కేశవ బృందాలతో సుమారు 300 మంది భజనతో అలరిస్తారు. కోలాటం, సాంఘిక నాటకాలతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు. శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడో బహుమతి 30 వేలు, నాలుగో బహుమతి రూ.20 వేలు, ఐదో బహుమతిగా రూ.10 వేలు అందించనున్నారు.



పూజల్లో దళితులు (ఫైల్)

ఆ నాలుగు గ్రామాలకు అవినాభావ సంబంధాలు :

ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామానికి, జి.కొండూరు మండలంలోని ఆత్కూరు, హెచ్. ముత్యాలంపాడు, కవులూరు గ్రామాలకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ నాలుగు గ్రామాలల్లో శ్రీరామనవమి చేసే వారంతా దగ్గర బంధువులే పిల్లల పెళ్లిళ్లతో నాలుగు చోట్ల బంధుత్వాలు ఏర్పడ్డాయి. నవమి వేడుకలు అత్యం త భక్తిశ్రద్ధలతో జరగడానికి కూడా ఇదో కారణం.

రాములోరి కల్యాణం తర్వాతే పెళ్లిళ్లు!

శ్రీరామనవమి రోజు రాములోరి కల్యాణం అయిన తర్వాతే ఆయా గ్రామాల్లో ఉన్న జంటలకు పెళ్లిళ్లు చేయడం అనవాయితీగా వస్తుంది. స్వామి తలపై అక్షింతలు పడకుండా పెళ్లిళ్లు చేసుకుంటే అశుభం అని భావించి పెద్దలు పిల్లలకు స్వామి కల్యాణం అయిన తర్వాతే పెళ్లిళ్లు చేస్తుంటారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం. ఈ సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ ఉంటారు.

శ్రీరామ నవమికి ప్రతి ఆడపిల్ల వస్తుంది



భజనకు, కోలాటానికి మా గ్రామం పెట్టింది పేరు. భజన పాటలు, కోలాట విన్యాసాలు చూడాల్సిందే. గ్రామంలోని ఆడపిల్లలు ప్రతి శ్రీరామ నవమికి తప్పనిసరిగా వస్తారు. ఇతర దేశాల్లో స్థిరపడినా, ఆర్మీలో ఉన్నా పండుగకు వస్తుంటారు. ప్రతి ఏడాది మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తాం.
- కె.కోటేశ్వరరావు, భజన మాస్టర్

దళితులే పూజారులు



రామాలయానికి పూజారులు దళితులే. తొలి పూజారి రెంటపల్లి సుబ్బయ్య మా తాత. ఇప్పటికీ దళితులే పూజారిగా కొన సాగుతుంటారు. శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటాం. వేల సంఖ్యలో భక్తులు వస్తారు. పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు.
- రెంటపల్లి మల్లి

వంశీ బెయిల్ పిటిషన్‌పై తీర్పు 7కు వాయిదా

గన్నవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ తీర్పును 7వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. తేలప్రోలుకు చెందిన శనగల శ్రీధర్‌రెడ్డి కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతు వంశీ తరఫున న్యాయవాది పిటిషన్ వేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు జరిగాయి. వంశీని మరోసారి ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఆత్కూరు పోలీసులు గన్నవరం కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. పోలీస్ కస్టడీకి అవసరం లేదని వంశీ న్యాయవాది, మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించారు. దీనిపై కూడా తీర్పును 7వ తేదీకి న్యాయధికారి వాయిదా వేసినట్లు పోలీసులు తెలిపారు.

రంగా పీటీ వారెంట్‌పై తీర్పు రిజర్వు

విజయవాడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ముదునూరి సత్య వర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో ఐదో నిందితుడిగా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగా పీటీ వారంట్‌పై విజయవాడ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్యాణి వాదనలు వినిపించారు. అనంతరం ఈనెల ఏడో తేదీన తీర్పును వెలువరిస్తామని న్యాయా ధికారి హిమబిందు వెల్లడించారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వంశీతోపాటు మరో నలుగురు అరెస్టయి రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంలో స్కెచ్‌ను రూపొందించిన రంగాను కోర్టులో హాజరుపరచడానికి పటమట పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గన్నవరంలోని పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో రంగా ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కొద్దిరోజుల క్రితం సీఐడీ పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

ఎన్టీఆర్ జిల్లాలో నిషేధాజ్ఞలు అమలు : సీపీ

గుణదల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖర్ బాబు తెలిపారు. ఈనెల 4వ తేదీ నుంచి మే 23వ తేదీ వరకు సెక్షన్ భారతీయ నాగరిక సురక్ష సహిత-2023 కింద నిషేదాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. నిషేదాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజా జీవనానికి ఇబ్బంది లేకుండా శాంతి భద్రతలకు విఘా తం కల్గకుండా ఉండాలన్న ఆలోచనతో నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

పీఏసీఎస్‌లలో అవకతవకలపై విచారణ

మచిలీపట్నం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల(పీఏసీఎస్)లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నట్లు జిల్లా సహకారశాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతిలో సహకారం అనే శీర్షికన ఈనెల 3వ తేదీన ఆంధ్రజ్యోతి లో వచ్చిన కథనంపై కలెక్టర్ బాలాజీ విచారణ చేయాలని ఆదేశాలు జారీచేశారని ఆయన తెలిపారు. జిల్లాలోని గోకవరం, ము క్కొల్లు, ముచ్చర్ల, నాగాయలంక, తరకటూరు పీఏసీఎస్‌లలో జరిగిన అవకతవకలపై విచారణాధికారులను నియమించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. మచిలీపట్నం మండలం గోకవరం పీఏసీఎస్‌లో రూ.45లక్షలు దుర్వినియోగమైనట్లుగా విచారణాధికారి ప్రాథమిక విచారణలో గుర్తించారని, విచారణ కొనసాగుతోందని తెలిపారు. గూడూరు మండలం తరకటూరు పీఏసీఎస్ సీఈవో రూ.35.69లక్షలు దుర్వినియోగం చేసినట్లుగా విచారణలో తేలిందని, ఈ అంశంపై పూర్తిస్థాయి నివేదిక రాగానే తదుపరి చర్యలు ఉంటాయన్నారు. గూడూరు మండలం ముక్కొల్లు పీఏసీఎస్‌లో విచారణ చేశామని, పర్సన్‌ఇన్‌చార్జి, సీఈవో కలిసి రూ.34.46 లక్షలను దుర్వినియోగం చేసినట్లుగా విచారణలో వెల్లడైందన్నారు. పీఏసీఎస్ సీఈవోను సస్పెండ్ చేశామన్నారు. పెడన మండలం ముచ్చర్ల పీఏసీఎస్ సీఈవో అవకతవకలకు పాల్పడ్డారని, ఈ అంశంపై విచారణ కొనసాగుతోందన్నారు. రూ.26 లక్షలకు సంబంధించిన నగదు వివరాలను పీఏసీఎస్ రికార్డులలో రాయలేదని విచారణలో వెల్లడైందన్నారు. సంబంధిత పీఏసీఎస్ సీఈవోను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. నాగాయలంక పీఏసీఎస్‌లో ఎరువులకు సంబంధించి రూ.9.02 లక్షలు, పీఏసీఎస్‌కు సంబంధించి రూ.1.56 లక్షలు దుర్వినియోగమైనట్లు విచారణలో వెల్లడైందన్నారు. అన్ని పీఏసీఎస్‌లలో పూర్తిస్థాయి విచారణ చేసి త్వరితగతిన నివేదికలు ఇవ్వాలని విచారణ అధికారులను ఆదేశించామన్నారు.

ఎస్ఆర్ఎం విద్యార్థిని సయ్యద్ హఫ్సాకు అవార్డు



వన్‌టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో రెండో సంవత్సరం పీహెచ్‌డీ విద్యార్థిని సయ్యద్ హఫ్సా బిట్స్ పిలానీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎవిడెన్స్ బేసిక్ మేనేజ్‌మెంట్ - 2025 అంశంలో ఉత్తమ అవార్డు అందుకుంది. ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఆమె బియాండ్ ది డెస్క్ ఫ్యూయలింగ్ డిజిటల్ ఇ న్నోవేషన్ త్రూ వర్క్ ప్లేస్ ఫ్లెక్సిబిలిటీ అంశంపై పత్రాన్ని సమర్పించగా అవార్డును ప్రదానం చేశారు. యూనివర్శిటీ డీన్ (ఆంధ్రప్రదేశ్) డాక్టర్ జమాన్ ఇక్బాల్ ఆమెను అభినందించారు హఫ్సా భర్త ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో పనిచేస్తున్నారు. హఫ్సా అవార్డు అందుకున్నందుకు ఆమె భర్త షేక్ సలీం, సోదరుడు చిత్తూరు జిల్లా నగరి డీఎస్పీ అహ్మద్ అజీజ్ అభినందించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్ 145, 154, 165
చికెన్ విత్ స్కిన్ 280
చికెన్ స్కిన్‌లెస్ 290

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 450

సివిల్ సప్లయి గోడౌన్ల తనిఖీలు



గోడౌన్లను తనిఖీ చేస్తున్న ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం

గుడివాడ రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేట్ గోడౌన్ల యాజమాన్యాలు విధులు సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం సివిల్ సప్లయి గోడౌన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రోజు ఎంత బియ్యం స్టాక్ వచ్చింది, ఎప్పుడు ఎంత మరలిస్తున్నారు, గాలి, వెలుతురు వచ్చేలా కూలీలతో నెట్లు కడుతున్నారో తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. మేనేజర్లు, సిబ్బంది ఖచ్చితంగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని తెలిపారు. తహసీల్దార్ రామకోటేశ్వరరావు, ఆర్ఐ నాగబాబు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



శిలువమార్గ యాత్ర నిర్వహిస్తున్న విశ్వాసులు

పెద ఎరుకపాడులో శిలువమార్గ యాత్ర

గుడివాడ, ఏప్రిల్ 04(ఆంధ్రజ్యోతి) : క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఉపవాస దీక్షల్లో భాగంగా క్రీస్తు శిలువమార్గ యాత్రలు పట్టణంలోని పెద ఎరుకపాడు ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆర్సీఎం విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయగురువు ఫాదర్ శ్రీకాంత్ ప్రత్యేక ప్రార్థనలతో యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు, ఉపదేశకులు బాస్కర్, అంథోని, క్రీస్తురాజు, సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

● ఎన్నికల ఎలక్ట్రోరల్ అధికారి జి.రమేష్



రాజకీయ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్ట్రోరల్ అధికారి రమేష్

పామర్రు, ఏప్రిల్04 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయపార్టీ నేతలు సహకరం అందించాలని పామర్రునియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోరల్ అధికారి జి.రమేష్ రాజకీయప్రతినిధులను కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాకుండా ముందుగానే ఓటర్లజాబితాలో మార్పులు, చేర్పులు సరిచేయించుకోవాలన్నారు. అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పువంటి అంశాలపై తగుసలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆమేరకు ఇక పై ప్రతినెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటమన్నారు. నియోజకవర్గంలో రాజకీయ పార్టీలవారు చురుగ్గా ఉండి ఎన్నికల అంశాలుంటే తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయపార్టీలకు విశ్వాసం కలుగుతుందన్నారు. దానితోపాటు ఎన్నికల సమయంలో హడావుడి పడకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాల్లోర్యాంపు,మురుగుదొడ్లుతదితర కనీస సదుపాయాలు ఎవరికిఇబ్బందిలేకుండా ముందుగానే కల్పించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. బూత్ స్థాయి అధికారులు ఖాళీలను తక్షణమే భర్తికి సహాయ ఎన్నికలఅధికార్లకు అధేశించారు. కార్యక్రమంలో ఐదుమండలాలకు చెందిన తహసిల్దార్లు, వివిదరాజకీయపార్టీల ప్రతినిధులు, ఎన్నికల డీటీలు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఈఓకు విరాళం అందజేస్తున్న దాత రఘు

సీతారాముల కల్యాణ మహోత్సవానికి విరాళం

పామర్రు, ఏప్రిల్04 (ఆంధ్రజ్యోతి): ఈనెల 6న పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్దగల శ్రీవీరాంజనేయ దేవస్థానం నందు జరగబోయే శ్రీసీతారామల స్వామి కళ్యాణోత్సవ వేడుకల నిర్వహణకు స్థానిక అక్షయ సీఫుడ్స్ అధినేత రఘు శుక్రవారం రూ.25,678 విరాళం ఈఓ ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు,మట్టా వెంకయ్య,దాడిపవన్, ఎంపిటిసి కూనపరెడ్డి సుబ్బారావు, ఈడేగంటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



ట్రోఫీ అందచేస్తున్న ప్రిన్సిపాల్ కరుణకుమార్

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అన్నారు. శుక్రవారం శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల(ఎస్.ఆర్.జీ.ఈ.సి) 27వ వార్షికోత్సవాల్లో భాగంగా క్రీడా, సాహిత్యసాంస్కృతిక విభాగాలకు సంబంధించిన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తి మేరకు వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎస్ఆర్‌జీఈసీ విద్యార్థులు క్రీడారంగంలో యూనివర్సిటీ స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలోనూ మంచి గుర్తిపు తెచ్చారని ఆయన అభినందించారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు కాంశ్య విగ్రహానికి ప్రిన్సిపాల్ బుర్రా కరుణకుమార్, వార్షికోత్సవ కన్వీనర్ డాక్టర్ సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడా, సాంస్కృతిక,సాహిత్య విభాగాలలో విజేతలైన విద్యార్థులకు, అధ్యాపకులకు బహుమతులు అందజేశారు. కళాశాల యాజమాన్య సలహాదారు రవీంద్రబాబు, వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండరామారావు, ఎంఆర్‌సీఈహెచ్ శాస్త్రి, కో-కన్వీనర్ డాక్టర్ టి.శ్రీనివాస్, కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.ఎం.రంగబాబు, బెస్ట్ అవుట్‌గోయింగ్ స్పోర్ట్స్ ఉమెన్ కె.అనిత, బెస్ట్ అవుట్‌గోయింగ్ స్పోర్ట్స్ మెన్ టి.వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివశంకర్ పాల్గొన్నారు.

దోసపాడు కాల్వ గండ్లకు మరమ్మతులు చేపట్టాలి

● డీసీ చైర్మన్ బొమ్మనబోయిన ఏసుబాబు



అధికారులతో మాట్లాడుతున్న బొమ్మనబోయిన ఏసుబాబు

నందివాడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): దోసపాడు కాల్వకు గండ్లకు మరమ్మతులు చేయించి, పంచాయతీ తాగునీటి చెరువులకు నీళ్ల అందేవిధంగా చర్యలు చేపట్టాలని నీటి సంఘాల అధ్యక్షుడు, డీసీ చైర్మన్ బొమ్మనబోయిన ఏసుబాబు అధికారులకు సూచించారు. జనార్ధనపురం నుంచి లక్ష్మీనరసింహాపురం వరకు గల కాలువను ఇరిగేషన్ డీఈ సూర్యభరత్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి తాగునీటి చెరువులకు, కాలువల ద్వారా నీటిని సరఫరా చేయనున్నామన్నారు. పంట కాలువల నీటి సరఫరా అయ్యే సమయంలో రైతు చేపల చెరువుల తూములు కాలువలలోకి తీయకూడదన్నారు. అనంతరం డీఈ భరత్ మాట్లాడుతూ దోసపాడు కాలువ పక్కనున్న చేపల రైతులకు నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సోమవారం నుంచి కాలువలో తూడు తొలగింపు పనులు జరిగే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్ శ్రీధర్, నీటి సంఘం ఉపాధ్యక్షులు నంబూరి రాకేష్, డైరెక్టర్ పెంటయ్య, బాబురావు, వెంకట రంగారావు, ప్రభాకరరావు, లక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.





వేడుకల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్ పొట్లూరి, డైరెక్టర్ మంజుల

విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

గుడివాడ, ఏప్రిల్ 04(ఆంధ్రజ్యోతి) : స్థానిక విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్ ఆర్.మంజులలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను, బహుమతులను అందజేశారు. పట్టభద్రుల వేషాధారణలో చిన్నారులు చేసిన ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో అమ్మవారి గొలుసు చోరీ

పమిడిముక్కల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మంటాడ కోదండ రామాలయంలో దర్శనానికి వచ్చి సీతమ్మవారి మెడలోని బంగారు గొలుసు చోరీకీ గురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కోదండరామాలయం అర్చకుడు అంజనీకుమార్ ఉదయం స్వామి పూజా సామగ్రి ఆలయప్రాంగణంలో శుభ్రపరుస్తున్న సమయంలో ఓ వ్యక్తి వచ్చి స్వామివారి దర్శనానికి వచ్చానని అర్చకునికి చెప్పి ప్రదక్షిణచేస్తున్నట్టు నటించి లోపలికి వెళ్లి సీతమ్మ విగ్రహానికి ఉన్న షుమారు 16 గ్రాముల నానుతాడు మంగళ సూత్రాలు చోరీ చేసి ద్విచక్రవాహనంపై ఉడాయించాడు. ఆలయ అర్చకుడు అనుమానంతో ఆలయం లోపలికి వెళ్లి చూడగా అమ్మవారి మెడలో గొలుసు కన్పించలేదు. దీంతో చుట్టుపక్కల వారిని పిలిచి విషయాన్ని తెలిపారు. అనంతరం స్థానికుల సాయంతో చుట్టుపక్కల పరిసరాల్లో అతడి కోసం వెతికినప్పటికి ఫలితం లేకపోయింది. దీంతో ఆలయ అర్చకుడు పమిడిముక్కల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వచ్చి ఆప్రాంతంలోని సీసీ కెమేరాల పుటేజీలు పరిశీలించినా అధారాలు లభించలేదు. కేసు నమోదు చేసి అగంతుకుని కోసం గాలిస్తున్నట్టు సీఐ చిట్టిబాబు తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైనర్ వేదాంతం

సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

గుడివాడ, ఏప్రిల్ 04(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుర్చుకోవాలని హైదరాబాద్ కార్పొరేట్ ట్రైనర్ వేదాంతం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్, ఎంపీఏ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధస్సు ప్రయోగాలను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఆర్‌కే ప్రసాద్, కె.ఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, ఎం.పి.ఎ విభాగాధిపతి మల్లిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పెదపారుపూడి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని యలమర్రు గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తున్నామన్నారు. పది నెలల్లోనే పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి నిధులు 88 లక్షలు, జెడ్పీ గ్రాంట్ 16 లక్షలు, డీఎంఎఫ్ నుంచి 18 లక్షలు వ్యయంతో యలమర్రు నుంచి జెమిగొల్వేపల్లి జెడ్పీ రోడ్డు, 15 అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.సీతా మహాలక్ష్మి, సర్పంచ్ కొల్లూరి అనూష, ఉపసర్పంచ్ సూరపనేని వెంకట సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి రమేష్, సీనియర్ నాయకుడు చిలక ఆంజనేయులు, నూతక్కి విశ్వేశ్వరరావు, చప్పిడి కిషోర్, గోగం రామారావు, కార్యదర్శి డీసీహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు ఆర్‌సీపీ రెడ్డి

వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసనలు తప్పవు : సీపీఎం

గుడివాడ, ఏప్రిల్ 04(ఆంధ్రజ్యోతి) : లౌకిక విలువలను, మైనార్టీల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని సీపీఎం నాయకులు ఆర్‌సీపీ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ హిందూ మతోన్మాద అజెండాతో కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చూపుతూ అనేక దాడులు చేస్తోందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు నీలం మురళీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నేత 20వ వర్ధంతి

గుడివాడ, ఏప్రిల్ 04(ఆంధ్రజ్యోతి) : స్థానిక సుందరయ్య భవన్‌లోసీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం సీనియర్ నేత వెంగళ రామారావు 20వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్‌సీపీ రెడ్డి, తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, పార్టీ సభ్యులు యేసయ్య, లంకా సురేంద్ర, వై.కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామారావు పెద్దకుమార్తె సరిత తదితరులు పాల్గొన్నారు.

ఈ బాధలు ఇక భరించలేను

● పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న



మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న

తోట్లవల్లూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పీహెచ్‌సీలో రెండో డాక్టర్ వస్తున్నా సక్రమంగా సేవలు అందించటం లేదని, దీంతో మూడేళ్ల నుంచి పడుతున్న బాధలను ఇక భరించలేనని పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ టి. సాయిప్రసన్న పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండల సమావేశం శుక్రవారం ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు వైద్యపరీక్షలు, ఇతర కార్యక్రమాలన్నీ తానే చూడాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పశువైద్య సేవలు సరిగా అందించటం లేదని, పశువైద్యాధికారి సాయిపూర్ణిమపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఉదయభాస్కర్ పాల్గొన్నారు.



ఉపాధి పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

ఉపాధి పనుల ప్రారంభం

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని పలుగ్రామాల్లో జాతీయ ఉపాధిహామీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కాగా కూరాడలో పంటబోదులు తవ్వకాల పులను శుక్రవారం ప్రారంభించారు. టీడీపీ నాయకులు కల్యాణపు నవాబు, బాసా రాంబాబు, బాసా గోవర్ధన్, పులి ప్రసాద్, శీరం రమేష్‌లు పూజలు నిర్వహించి ప్రారంభించారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎండీవో కె.విమాదేవి

కూచిపూడి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మొవ్వ మండలంలోని 16 సచివాలయాల పరిధిలో గల 21 గ్రామపంచాయతీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీపై మంజూరైన రుణాలకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు అనుసంధానమైన బ్యాంకర్ల సమక్షంలో ఎంపీడీవో జె.విమాదేవి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు కాజ, పెదపూడి, భట్లపెనుమర్రు, నిడుమోలు, నిమ్మకూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర బ్యాంక్), కూచిపూడి, నిడుమోలు, పెదముత్తేవి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మొవ్వ కోసూరు ఇండియన్ బ్యాంక్, మొవ్వ కో-ఆపరేటివ్ బ్యాంక్, కూచిపూడి సప్తగిరి గ్రామీణ బ్యాంక్, మొవ్వ బరోడా బ్యాంక్ అధికారులు హాజరయ్యారు. అలాగే 16 సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు హాజరై దరఖాస్తుదారుల ధ్రువపత్రాలు పరిశీలించారు. 598 మంది అభ్యర్థులకు గాను 542 మంది హాజరయ్యారు.

గుడివాడ : స్థానిక కైకాల కళామందిరంలో ఈ నెల 7వ తేదీన పట్టణంలోని 17 నుంచి 36 వార్డు సచివాలయాల పరిధిలోని ఈబీసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE

» గుంటూరు NH5 హాయ్‌ల్యాండ్ దగ్గరలో చిన కాకాని గ్రామం నందు డో.నెం. 6-188 కు సమీపమున సుమారు 160 చ.గల విస్తీర్ణం గల ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 98499 77702 AJB- 1973

» మచిలీపట్నం పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పెట్టుబడికి ఇదే సరైన సమయం. బస్టాండ్‌కి కేవలం 5 కిమీ. పోర్ట్‌కి 3.5 కి.మీ. దూరంలో సెంటు 2.50 లక్షలు మాత్రమే. ప్లాటు సైజు 11 సెంట్లు. ✆ 77949 91455 AJB- 968

MANAGEMENT SEATS

BPT, BSc., (MLT) సీట్లు : విజయవాడలోని ప్రముఖ కాలేజీలో 2024-25 సం.కి BPT, BSc., (MLT) మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. సంప్రదించండి : Principal 80082 80062. AJT - 1112

WANTED

★ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph.: 99120 11499, 99120 11899. AJH-003137

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్ట్ 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since 2001): 97053 35678 AJB- 175

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	145, 154, 165
చికెన్ విత్ స్కిన్	280
చికెన్ స్కిన్‌లెస్	290

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 450

బందరుకోటలో నవమి వేడుకలకు రంగం సిద్ధం



మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బందరుకోటలోని కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలకు రంగం సిద్ధం చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆయన సతీమణి కొల్లు నీలిమలు శుక్రవారం సాయంత్రం ఉత్సవ పూజలు ప్రారంభించారు. ఆలయానికి పూర్తి స్థాయిలో గ్రానైట్, గాలిగోపురం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కాగా నగరంలోని భద్రాద్రి రామాలయం, పరాసుపేట ఆంజనేయ స్వామి వారి దేవాలయం, పోలీసు రామాలయాల్లో కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పెడన, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పెడనలో కలంకారీ క్లస్టర్ త్వరితగతిన ఏర్పాటయ్యేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో కలంకారీ ఆర్టిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బళ్ల ప్రసాద్ అధ్యక్షతన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ (ఎంఎస్ఎంఈ) ఆధ్వర్యంలో శుక్రవారం కలంకారీ క్లస్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కలంకారీ వస్త్రాల తయారీకి సంబంధించిన వివిధ దశలలో టెక్నాలజీని వినియోగించడం ఎంతో అవసరమన్నారు. జైపూర్‌లో టెక్నాలజీని వినియోగించి స్పీడుగా వస్త్రాలు తయారు చేసే విధానాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. తెలుత టెక్స్‌టైల్ నిపుణులు కృషికుమార్, అశ్వనీకుమార్‌లు జైపూర్‌లో ఆధునిక యంత్రాలతో కలంకారీ వస్త్రాలు తయారు చేస్తున్న విధానానికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పరిశ్రమల శాఖ జీఎం వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు, మచిలీపట్నం జ్యూయలరీ పార్కు అధ్యక్షుడు వి. వెంకటసుబ్బారావు, యక్కల శ్యామలయ్య, కట్టా మూర్తి, ఊటుకూరి శ్రీగిరి, కట్టా మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

నాగేశ్వరరావుపేటలో 8 నుంచి 11 వరకు ధార్మిక కార్యక్రమాలు

నాగేశ్వరరావుపేట కోదండ రామాలయంలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు 4 రోజుల పాటు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక దేవాంగుల కల్యాణ మండపంలో శుక్రవారం టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నాలుగు రోజుల్లో టీటీడీ ధర్మచారిణి జొన్నలగడ్డ మాధవి, ఫణి తదితరుల ఉపన్యాసాలు ఏర్పాటు చేశారన్నారు. 11వ తేదీ ఉదయం 10 గంటలకు 100 మంది ముత్తయిదువులతో సామూహిక కుంకుమార్చన ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మప్రచార పరిషత్ ప్రతినిధి తురగా ప్రసాద్, పెడన మున్సిపల్ కమిషనర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పెడన ఏఎంసీ చైర్మన్‌గా భీముని అనంతలక్ష్మి



పెడన, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పెడన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా ఉరివి గ్రామానికి చెంది న జనసేన నాయకురాలు భీముని అనంతలక్ష్మిని నియమించారు. టీడీపీ, జనసేనల మధ్య ఉన్న పొత్తు కారణంగా జనసేన చెందిన అనంతలక్ష్మికి ఈ పదవి దక్కింది.

మలబార్ గోల్డ్ షోరూంలో చోరీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ డైమండ్ షోరూంలో శుక్రవారం చోరీ జరిగింది. 31 గ్రాముల ఆభరణం దొంగిలించినట్టు షాపు మేనేజర్ ఆర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఏసుబాబు దర్యాప్తు చేస్తున్నారు. కాగా సీసీ కెమెరాను పోలీసులు పరిశీలించగా నిందితుడు మాస్క్ ధరించి వచ్చినట్టు తెలుస్తోంది.



రాజ్యలక్ష్మికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు

బీసీ సంఘ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా రాజ్యలక్ష్మి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంఘ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా రాజ్యలక్ష్మిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు నియామకపత్రం అందజేశారు. గుంటూరు టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నానికి చెందిన రాజ్యలక్ష్మిని నియమించారు. జిల్లా అధ్యక్షుడు కె.వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసించాలి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసిస్తే ఆశించిన లక్ష్యాలు చేరుకోవచ్చని బందరు డీవైఈవో శేఖర్‌సింగ్ అన్నారు. మచిలీపట్నం రుస్తుంబాద బాలికల మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం జిల్లా స్థాయిలో మనస్తత్వ వికాసంపై విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టుల్లో మోపిదేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రథమ, గుడివాడ గాంధీ మున్సిపల్ హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా డీవైఈవో మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యాశాఖ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మోమిన్, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ జాన్‌సాహెబ్, జంపాన భానుకిరణ్, బ్రహ్మం, హెచ్‌ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రవీంద్రను విమర్శించేస్థాయి వైసీపీ నాయకులకు లేదు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నగర అభివృద్ధికి అడ్డు పడుతూ ఇళ్లపట్టాల పేరుతో ప్రజలను మోసం చేసిన వైసీపీ నాయకులకు ప్రజలు మళ్లీ జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని టీడీపీ నాయకులు ఐ. దిలీప్‌కుమార్, టీడీపీ నగర అధ్యక్షుడు ఎండి ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావులు పేర్కొన్నారు. శుక్రవారం చిలకలపూడిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ నాయకులు తన స్వప్రయోజనం కోసం హోసన్నా ప్రార్థనా మందిరం వద్ద ఉన్న ఇళ్లను తొలగించారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర నగరాభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆక్రమణలను తొలగిస్తుంటే వైసీపీ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారన్నారు. టీడీపీ నాయకులు పి.వి. ఫణికుమార్, రామగాని రత్నారావు, నూకల శేషబాబు, ఎం. వెంకటేశ్వరరావు, నూకల బెనర్జీ పాల్గొన్నారు.

నేడు భద్రాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా మచిలీపట్నం నుంచి భద్రాచలానికి శుక్రవారం ఉదయం 8 గంటలకు, రాత్రి 11 గంటలకు రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను ఏర్పాటు చేశామని ఆర్టీసీ డీఎం పెద్దిరాజు తెలిపారు. సీట్ల రిజర్వేషన్ కోసం 8808807789కు ఫోన్ చేయవచ్చన్నారు.

ఆరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

అవనిగడ్డ రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రెసిడెంట్ గొళ్ల కృష్ణ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులను నియమించటం జరిగింది. అవనిగడ్డ మండల అధ్యక్షుడిగా నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, నాగాయలంక మండల అధ్యక్షుడిగా అందె లెనిన్, కోడూరు మండల అధ్యక్షుడిగా ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటసాల మండల అధ్యక్షుడిగా లంకే ఆంజనేయులు వర్మ, చల్లపల్లి మండల అధ్యక్షుడిగా అప్పికట్ల వెంకటస్వామి, మోపిదేవి మండల అధ్యక్షుడిగా ఆజా నరేంద్రరావులను నియమించారు.



రాజేశ్వరికి కారుణ్య నియామకపత్రం అందజేస్తున్న ఎస్పీ గంగాధరరావు

కారుణ్య నియామకాలు చేపడుతున్నాం: ఎస్పీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మురాల వెంకటేశ్వరరావు భార్య మురాల రాజేశ్వరికి శుక్రవారం జిల్లా ఎస్పీ గంగాధరరావు, కారుణ్య నియామకపత్రం అందజేశారు. 2024 మే నెల్లో వెంకటేశ్వరరావు మృతి చెందారు. వెంకటేశ్వరరావు భార్య రాజేశ్వరిని జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్పీలు వి.వి. నాయుడు, సత్యనారాయణ, ఏఓ ఎం.ఎం. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మత్స్యకార సంఘాల బలోపేతానికి కృషి

● సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్

అవనిగడ్డ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని కృష్ణాజిల్లా మత్స్యకారు సహకార సంఘం అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగ రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.నాగరాజుతో కలసి అవనిగడ్డలోని మత్స్యశాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారిని కలసిన మత్స్యకారుల సహకార సంఘాల నాయకులతో మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మత్స్యకార సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికై తొలిసారి అవనిగడ్డ వచ్చిన నాగ రమేష్‌ను కార్యాలయ సిబ్బంది, మత్స్యకార సంఘాల నాయకులు దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. టీడీపీ బీసీ ఫెడరేషన్ అగ్నికుల క్షత్రియుల విభాగం కృష్ణాజిల్లా కన్వీనర్ లకనం నాగాంజనేయులు, నాయకులు రేవు సువర్ణరాజు, క్రరి కృష్ణమూర్తి, నాగిడి తాతారావు, అవనిగడ్డ మత్స్యశాఖ ఏడీఆర్.ప్రతిభ, ఎఫ్‌డీవో సునీత పాల్గొన్నారు.

అవనిగడ్డ - కోడూరు రోడ్డు పనులు ప్రారంభం

కోడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వేసవి సమయం పూర్తయ్యే లోగా అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి పనులను పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ శాఖ డీఈ రమేష్ తెలిపారు. అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి పనులను శుక్రవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు రహదారిపై ఒక లేయర్‌ను పూర్తి చేసి, తదుపరి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. కోడూరు మండల ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో, వర్షాకాలం లోపే రానున్న రెండు నెలల్లోనే పనులను పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

స్టూడెంట్ కిట్లు అందించడమే లక్ష్యం

పెడన, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యేనాటికి విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకుడు జి. మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లను భద్రపరిచేందుకు గాను స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. కిట్లను భద్రపరిచేందుకు స్టాక్ పాయింట్ అనువుగా ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులు, బూట్లు, బ్యాగులు, నోటు పుస్తకాలు అందచేస్తామన్నారు. ఈ పథకం సక్రమ అమలు కోసం మండల, జిల్లా స్థాయి కమిటీలను నియమించామన్నారు. సమగ్ర శిక్ష సీఎంవో టి. రమేష్, ఎంఈవో 2 వై.వి. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో శిక్షణ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లాలో డీఎస్సీకి దరఖాస్తు చేసిన బీసీ, ఈబీసీ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా బీసీ సంక్షేమాధికారి రమేష్ తెలిపారు. ఆన్‌లైన్‌లో శిక్షణ పొందే అభ్యర్థులు టెట్ పరీక్ష పాసై ఉండాలన్నారు. జిల్లాకు 200 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. దరఖాస్తులను జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పొందవచ్చు.

ఘనంగా విద్యానికేతన్ వార్షికోత్సవం

అవనిగడ్డ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వార్షికోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. అవనిగడ్డలో విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు, కృష్ణా జిల్లా పూర్వపు కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ కరస్పాండెంట్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్, మండలి వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, పూర్వపు కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు

కొబ్బరి చెట్ల ఫలసాయంపై నిలదీత

మండల సమావేశంలో అధికారులను ప్రశ్నించిన వైస్ ఎంపీపీ కిరణ్

అవనిగడ్డ రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెంచిన కొబ్బరి చెట్ల ఫలసాయం ఏమవుతుందో తెలపాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు దిడ్ల కిరణ్ డిమాండ్ చేశారు. అవనిగడ్డ మండల సమావేశం ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కొబ్బరి చెట్ల పెంపకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఏం చేస్తున్నారో తెలపాలని అధికారులను నిలదీశారు. ఈ ఆదాయాన్ని విద్యార్థుల సంక్షేమానికి వినియోగించాలే తప్ప, స్వప్రయోజనాలకు వినియోగించరాదన్నారు. మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ మాట్లాడుతూ ఇటీవల అశ్వారావుపాలెంలో చేపట్టిన పంట కాల్వల తవ్వకం పనులకు ఇరిగేషన్ నిధులు, మరోవైపు ఉపాధి నిధులు కేటాయించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రవితేజ ఈ విషయంలో కొంతమేర పొరపాటు జరగటంతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు నిలిపివేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియకుమారి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఘంటసాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయి కమిటీ సమష్టిగా కృషి చేయాలని గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం శ్రీకాకుళం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలకు తల్లిదండ్రులు ప్రోత్సహించకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు దాటకుండా బాల్య వివాహాలు చేయటం ద్వారా బాలికలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ ఫణి, వెల్ఫేర్ అసిస్టెంట్ శశాంక్, మహిళా పోలీసు మోనిక, అంగన్వాడీ టీచర్లు ఆదిరాల కనకదుర్గ, ఏ.శివరాణి, కె.వి.ఎస్.పుష్పరాణి, ఆశా వర్కర్ ఫణిశ్రీ, ఏఎన్‌ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

మోపిదేవి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.శ్రీవిద్య తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురంపంచాయతీ శివారు అన్నవరం గ్రామంలో భూముల రీ సర్వే, గ్రామ సభ, ర్యాలీ నిర్వహించారు. భూములకు సం బంధించిన అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. రైతులు వారి భూములకు సంబంధించిన సరైన ధృవపత్రాలు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సర్పంచ్ తుమ్మా సోములమ్మ, మండల సర్వేయర్ రామకృష్ణ, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తక్కువని భావించొద్దు

కోడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తక్కువ అని భావించవద్దని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరు ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద 2024-25 విద్యాసంవత్సర బాలోత్సవ కార్యక్రమాలు మండల విద్యాకుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అప్పికట్ల అప్పారావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంఈవో రామదాసు, విశ్వనాథపల్లి శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీను నాయక్, ఎంపీడీవో సుధా ప్రవీణ్, ఎస్సై చాణిక్య, జెడ్పీటీసీ యాదవరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికి ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి

చల్లపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కేవీవీ. ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వీకరించిన నివేశనా స్థలాల అర్జీలను సీపీఐ నేతలు శుక్రవారం చల్లపల్లి తహసీల్దార్ డి. వనజాక్షికి అందజేశారు. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటిస్థలంతోపాటుగా గృహనిర్మాణానికి కనీసం రూ.5లక్షలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు మల్లుపెద్ది రత్నకుమారి, కంఠంనేని జ్యోత్స్నాదేవి, నాగేంద్రమ్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతుసంఘం రాష్ట్రనేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు మల్లుపెద్ది బోసు, సిద్ధాబత్తుల వాసు, కొల్లూరి శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

కోడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : యువకుడు అదృశ్యమైన సంఘటన కోడూరు మండల పరిధిలోని నక్కవానిదారి గ్రామంలో చోటుచేసుకుంది. నక్కవానిదారి గ్రామానికి చెందిన జరుగు సత్యనారాయణ కుమారుడు లక్ష్మీవర్ధన్(22) రెండో తేదీ రాత్రి ఇంటి నుంచి ఫోన్ మాట్లాడుతూ బయటకు వెళ్లి ఇప్పటివరకూ ఇంటికి తిగిరి రాలేదు. అతనికి ఫోన్‌చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడు తండ్రి సత్యనారాయణ కోడూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సై చాణక్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బుసక రవాణాదారుడికి జరిమాన

కోడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : రామకృష్ణాపురం నుంచి అనుమ తులు లేకుండా అక్రమంగా బుసక రవాణా చేస్తున్న టిప్పర్‌ను కోడూరు ఎస్సై చాణక్య శుక్రవారం అదుపులోకి తీసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కోడూరు మండలంలో బుసక రవాణాకు ఎటువంటి అనుమతులు లేవని అక్రమంగా బుసక తరలించిన వ్యక్తికి రూ.10వేల జరిమానా విధించినట్టు కోడూరు తహసీల్దార్ శ్రీనునాయక్ తెలిపారు.

స్కూల్ అసిస్టెంట్ల జాబితా విడుదల

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ స్కూలు అసిస్టెంట్లకు త్వరలో పదోన్నతులు కల్పించనున్నట్టు డీఈవో రామారావు తెలిపారు. ఇందుకుగాను ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ, మున్సిపల్, జిల్లాపరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ల సీనియర్‌ల జాబితా విడుదల చేసినట్టు డీఈవో పేర్కొన్నారు. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో ఈ జాబితాను పోస్ట్ చేశామన్నారు. జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీలోగా డీఈవో కార్యాలయానికి వచ్చి రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన తెలిపారు. గడువు ముగిసిన తరువాత అభ్యంతరాలను స్వీకరించరని తెలిపారు.

సముద్రంలోకి తాబేలు పిల్లలు



గిరిపురంలో తాబేలు పిల్లలను సముద్రంలోకి వదులుతున్న అధికారులు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : తాబేలు సంతతి అంతరించిపోకుండా ఉండేందుకు తాళ్లపాలెం శివారు గిరిపురంలో ఏర్పాటు చేసిన ఆలివ్ రిడ్లే తాబేలు గుడ్ల సంరక్షణ కేంద్రంలో ఉత్పత్తి చేసిన తాబేలు గుడ్లనుంచి బయటకు వచ్చిన పిల్లలను శుక్రవారం బీచ్‌లో విడుదల చేశారు. ఇందులో భాగంగా 300 ఆలివ్ రిడ్లే తాబేలు పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజర్ సాయి, సంరక్షణ కేంద్రం ఇన్‌చార్జి కె. నాగరాజు, గిలకలదిండి మెరైన్ ఎస్సైలు వీజే. చంద్రబోసు, పరింకాయల మురళీకృష్ణ, స్టేషన్ రైటర్ మద్దియ్య, సముద్రయ్య తదితులు పాల్గొన్నారు.

రెండ్రోజుల్లో తాగునీరు విడుదల

అవనిగడ్డ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మరో రెండు రోజుల్లో దివిసీమలోని తాగునీటి చెరువుకు నీటిని విడుదల చేయనున్నట్టు ఇరిగేషన్ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఇప్పటికే పంట కాలువల ద్వారా నీటిని విడుదల చేశారన్నారు. ఎగువ ప్రాం తాల్లోని చెరువులకు ఆ నీటి ని పంపిణీ చేస్తున్నామని వివరించారు.



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE

» గుంటూరు NH5 హాయ్‌ల్యాండ్ దగ్గరలో చిన కాకాని గ్రామం నందు డో.నెం. 6-188 కు సమీపమున సుమారు 160 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 98499 77702 AJB- 1973

» మచిలీపట్నం పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పెట్టుబడికి ఇదే సరైన సమయం. బస్టాండ్‌కి కేవలం 5 కిమీ. పోర్ట్‌కి 3.5 కి.మీ. దూరంలో సెంటు 2.50 లక్షలు మాత్రమే. ప్లాటు సైజు 11 సెంట్లు. ✆ 77949 91455 AJB- 968

MANAGEMENT SEATS

BPT, BSc., (MLT) సీట్లు : విజయవాడలోని ప్రముఖ కాలేజిలో 2024-25 సం.కి BPT, BSc., (MLT) మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. సంప్రదించండి : Principal 80082 80062. AJT - 1112

WANTED

★ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 18K. Ph.: 99120 11499, 99120 11899. AJH-003137

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since 2001): 97053 35678 AJB- 175

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ 220/- కలర్ 30% EXTRA

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు ✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు ✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, ఏజీఎం : 99854 11234